


9వ పేజీలో..

# ఎక్కడి ధాన్యం అక్కడే

ఆందోళన చెందుతున్న రైతన్నలు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 20, ఏప్రిల్ 2025 16 పేజీలు




2వ పేజీలో..

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా..

# చర్యలు తీసుకోవాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త ఏప్రిల్ 19.

యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి సన్న బియ్యం ,తాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. వానాకాలం పంట ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు




# మతలబు ఏంటో!

## విచారణ సాగేనా ... ఆగేనా ?

ఆనవాయితీని పక్కన పెట్టిన అధికారులు

జనగామ జిల్లా డీసీవోకు యాదాద్రి జిల్లా డీసీవోగా అదనపు బాధ్యతలు

సహకార శాఖలో గుసగుసలు

అవినీతి అక్రమాల కథ కంచికేనా ?

లోతైనా విచారణ జరపాలంటూ అఖిలపక్షాల నుంచి వినిపిస్తున్న డిమాండ్

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలోని సహకార శాఖ పరిధిలో అవినీతి అక్రమాల విచారణ కథ కంచికేనా అంటే అవుననే పరిస్థితులు గోచరిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కర్షకులకు మెరుగైన సేవలందించేందుకు ఒకవైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని డీసీసీబీ చైర్మన్ అడుగులు వేస్తుంటే అందుకు పూర్తి విరుద్ధంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అందిన కాడికి అడ్డగోలుగా

2వ పేజీలో..



## వేసవి..

# క్రీడా శిబిరాలు

### జిల్లాలో 12 చోట్ల క్రీడల నిర్వహణ

ప్రణాళిక రూపొందించిన అధికారులు

వ్యాయామ ఉపాధ్యాయుల ఎంపికకు కసరత్తు

దరఖాస్తుల స్వీకరణ పూర్తి

పది మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో నిర్వహణ

విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి సమయం ఉండటంతో ప్రస్తుతం ఖాళీగా ఉంటున్న విద్యార్థుల కోసం ప్రభుత్వము వేసవిలో క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వేసవిలో క్రీడా శిబిరాలు నిర్వహించడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లాలో మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు పిల్లలకు క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పూర్తయ్యాయి. ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ 2 పరీక్షలు ఈనెల 17తో పూర్తి

2 లో..

## పాడిగేదెల..

# మృత్యుఘోష

ఒకే రోజు ఏడు గేదెలు మృతి

మేతకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్న గేదెలు

లక్షల రూపాయలు నష్టపోతున్న యజమానులు

కాపలా లేకుండా పశువులను వదిలి వేస్తున్న యజమానులు



2వ పేజీలో..

గరిడేపల్లి, ప్రభాతవార్త

పశుగ్రాసం కొరత.... పూర్తయిన యాసంగి పంట పనులు.... పాడి గేదెల ప్రాణాలను హరిస్తున్నాయి.... మేత కోసం యజమానులు పశువులను వదలడంతో ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఆయకట్టు



2వ పేజీలో..

## కళాశాల భవనం పై నుండి దూకి

# విద్యార్థిని ఆత్మహత్య

కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

చదువులో రాణించలేకపోవడం, పలు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్

# వేసవి క్రీడా శిబిరాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చేశారు. ఈనెల 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నారు. ఈనెల 23న పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రోగ్రెస్ కార్డులను అందజేసి విద్యార్థులను ఇళ్లకు పంపనున్నారు. ఇప్పటికే పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంతోమంది ఖాళీగా ఉంటున్నారు. పిల్లల భద్రత తల్లిదండ్రులకు సవాల్ గా మారింది. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు ఖాళీగా ఉండటంతో కొంతమేరకు సమస్యలు ఉత్పన్నమవుతాయి. మొబైల్ ఫోన్స్ తో కాలక్షేపం చేయటం, టీవీలకు అతుక్కు పోవడం జరుగుతుంది. ఖాళీగా ఉండటంతో సవాలక్ష ఆలోచనలు వస్తుంటాయి. మండుతున్న ఎండల్లో తిరుగుతుంటారు. దీంతో అనారోగ్యానికి పిల్లలు గురి కావలసిన పరిస్థితి నెలకొంటుంది. అసలే ఒకవైపు ఎండలు మండుతున్నాయి. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన కొంతమంది విద్యార్థులు పాలిటెక్నిక్, ఎంసెట్ కోచింగ్ కు వెళ్తున్నారు. మరి కొంతమంది ఇంటి వద్ద ప్రిపేర్ అవుతున్నారు. కోచింగ్ లకు వెళ్ళని వారు ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి సమయం ఉండటంతో ప్రస్తుతం ఖాళీగా ఉంటున్న విద్యార్థుల కోసం ప్రభుత్వము వేసవిలో క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వేసవిలో క్రీడా శిబిరాలు నిర్వహించడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లాలో మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు పిల్లలకు క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. జిల్లా కలెక్టర్ క్రీడల చైర్మన్గా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి క్రీడలకు సంబంధించి నివేదిక పంపారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. 12 చోట్ల వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు నిర్ణయించారు. 10 మండలాల పరిధిలో రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా 12 ప్రాంతాల్లో క్రీడలను నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. విద్యార్థుల దృష్టి ఇతర అంశాలపైకి మరలకుండా ఉండేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. పిల్లలకు ఏ ఏ క్రీడలలో ఇష్టం ఉందో సదరు క్రీడలకు ఎంపిక చేసి ఉచితంగా శిక్షణ ఇచ్చి మంచి క్రీడాకారులుగా తయారు చేయనున్నారు. నెల రోజుల్లో విద్యార్థులు మంచి క్రీడాకారులుగా తయారు కావడానికి నైపుణ్యాలు నేర్చుకోవచ్చు. వివిధ క్రీడలను నిర్వహించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు అవసరం. ఈ మేరకు సంబంధిత అధికారులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. క్రీడా శిబిరాలు ప్రారంభం కావడానికి మరో 10 రోజులు సమయం ఉండడంతో వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నారు. అధికారులు అదే పనిలో ఉన్నారు. క్రీడా సామాగ్రి కూడా మూడు నాలుగు రోజుల్లో జిల్లా కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. క్రీడల మెటీరియల్ అవసరం ఎంతైనా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించే వారికి నెలకు 4వేల రూపాయలు వేతనాన్ని చెల్లించనున్నారు. అంతేకాకుండా మే నెలలో ఎండలు మరింత తీవ్రంగా ఉండనున్నందున శిబిరాల్లో క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. తాగునీ రు టెంట్ మెడికల్ కిట్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. తుంగతుర్తి మండలం వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడ, చిలుకూరు మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కబడ్డీ, నడిగూడెం ఉన్నత పాఠశాలలో కబడ్డీ, కోదాడ మండలం కూచిపూడి ఉన్నత పాఠశాలలో కోకో, సూర్యాపేట మండలం ఎర్కలపల్లి ఉన్నత పాఠశాలలో కోకో, సూర్యాపేట మండలం టేకుమట్ల ఉన్నత పాఠశాలలో వాలీబాల్, జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కోదాడ మండలం గుడిబండ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, చిలుకూరు మండలం పాలేఅన్నారం ఉన్నత పాఠశాలలో వాలీబాల్, మేళ్లచెరువు మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నారు. అదేవిధంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రిలో అథ్లెటిక్స్, కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నారు. ఆయా పాఠశాలల్లో ఆట స్థలాలను చదును చేస్తున్నారు. క్రీడల నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. వేసవి సెలవుల్లో ఖాళీగా ఉంటున్న విద్యార్థులకు క్రీడా శిబిరాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. క్రీడా నైపుణ్యాలను పెంచుకోవడానికి మంచి అవకాశం అని అధికారులు అంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి క్రీడల్లో పాల్గొనేలా సహకరించాలని కోరుతున్నారు.

# మతలబు ఏంటో ..!

దోచుకుతింటున్నారని ఆ శాఖ ఉన్నతాధికారులకే ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు సైతం లేకపోలేదు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ పేరిట సహకార సంఘాలకు ప్రతి సీజన్లో లక్షలాది రూపాయలు కమీషన్ రూపకంగా సహకార సంఘాల్లో జమ అవుతూ వస్తుంది. నిధుల కరగదీతపై కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు కన్ను పడడంతో లక్షల రూపాయల ప్రజాధనం ఐస్ముక్కలా కరగదీస్తున్న బాగోతాలపై ఇటీవల వార్త పత్రికలో వరుస కథనాలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెచ్చింది. వరుస కథనాలకు స్పందించిన జిల్లా అధికార అధికారి అవినీతి గుట్టు రట్టు చేసేందుకు అక్రమాల నిగ్గు తేల్చేందుకు సమగ్ర విచారణకు ఆదేశించారు. ఇందు కోసం విచారణ చేయగలిగిన అధికారుల బృందాన్ని నియమించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సహకార సంఘాలను సందర్శించి సదరు విచారణ బృందం తనిఖీలు చేస్తుండగానే జిల్లా సహకార అధికారి అకస్మిక సెలవుపై వెళ్లడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అయితే సదరు డీసీవో అకస్మిక సెలవుపై వెళ్లడానికి ఇదే శాఖలో ఒక కీలక హోదాలో పనిచేస్తున్న జిల్లా స్థాయి అధికారి పావులు కదిపినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ... జనగామ జిల్లా డీసీవో అధికారిణి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీవో అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా సహకార కార్యాలయంలో అలజడి నెలకొంది. వాస్తవంగా సహకార సంఘాల్లో నెలకొన్న అవినీతి అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ముక్కుసూటిగా వ్యవహరించే డీసీవో అకస్మాత్తుగా విచారణకు ఉత్తర్వులు జారీ చేసిన 24 గంటలు గడువక ముందే అకస్మిక సెలవుపై వెళ్లడంతో అనేక విమర్శలకు తావిస్తున్నాయి. ఇదే శాఖలో పనిచేసే అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించిన సహకార శాఖ ఉన్నతాధికారులు గతానికి భిన్నంగా జనగామ డీసీవోకు యాదాద్రి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించడంతో అక్రమాల విచారణ పారదర్శకంగా చేపట్టడానికేనా .. లేక లోతైన విచారణ జరగకుండా కప్పు పుచ్చుకోవడానికేనా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. 2017 -18 నుంచి 2023 -24 రబీ వరకు సుమారుగా రూ.36,22,895 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేస్తే రూ.6234,91,26,431 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోలు నిర్వహణ చేపట్టినందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు క్వింటాల ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేసినందుకు గాను రూ.91,07,69,139లను సహకార సంఘాల ఖజానాలో జమ చేసింది. వచ్చిన నిధులను రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఖర్చు చేయాల్సిన కొన్ని సహకార సంఘాలు నిబంధనలను విస్మరిస్తూ పెట్రోల్ బంకుల, గోదాముల, కార్యాలయాల నిర్వహణ పేరుతో అడ్డగోలుగా లక్షల రూపాయల నిధులను గోల్మాల్ చేసినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులకు కొన్ని సహకార సంఘాల పాలకవర్గాల సభ్యులు ఫిర్యాదు చేసిన సంఘటనలు యాదాద్రి జిల్లాలో లేకపోలేదు. నిధులను మింగిన అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన కొంతమంది ఆడిట్ అధికారులు సైతం జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించే తరహాలో ఆడిట్ నివేదికలు తయారు చేస్తూ అక్రమార్కులకే కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా ... జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నిగ్గు తేల్చడానికి దృష్టి సారించకపోతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా స్థాయిలోని డీసీసీబీ చైర్మన్ పారదర్శకంగా నిధులు ఖర్చు చేసి వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం అడ్డగోలుగా నిధులను కరుగదీస్తున్న అక్రమార్కుల వ్యవహారాలు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడకపోతున్న తీరు పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో కొన్ని సహకార సంఘాలకు సెక్షన్ 51 కింద విచారణ జరిపినా సదరు నివేదికలను వెల్లడించకుండా డీసీవో కార్యాలయంలో పనిచేసే ఓ కీలక అధికారి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సహకార సంఘం నిబంధనలను తుంగలో తొక్కుతూ నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్న అక్రమార్కులపై లోతైన విచారణ జరిపిస్తే కళ్ళు బైర్లుకమ్మే సంఘటనలు వెలుగు చూసే అవకాశాలు లేకపోలేదు.

# కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

కళాశాలలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిలుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వగిడిపల్లి గ్రామానికి చెందిన గంగాధర కృష్ణవేణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుందన్నారు. ఉగాది పండుగకు సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లిన కృష్ణవేణి శుక్రవారం తల్లి లక్ష్మి తో కలిసి రాత్రి తొమ్మిది గంటలకు కళాశాలకు చేరుకున్నట్లు తెలిపారు. తల్లితో కలిసి రూమ్ లో ఉన్న కృష్ణవేణి తెల్లవారుజామున గదిలో నుండి బయటకు వచ్చి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు విద్యార్థిని మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులు తమ అమ్మాయి చదువులో రాణించ లేకపోవడంతో మనస్తాపంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మృతురాలి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులోఇబ్బందులు లేకుండా చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే యాసంగి సీజన్ లో అదనంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని,ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే రైతులు ప్రైవేట్ గా ధాన్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతున్నదని, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభాకు ఆహార భద్రత సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ తాగు నీటి సరఫరా లో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.త్రాగు నీటి సరఫరా నిర్వహణ కు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మండల కేంద్రా ల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుముల (హాలియ) తహసీల్దార్ కార్యాలయం నుండి హాజరుకాగా, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జ్ అధికారి హరీష్ హాజరయ్యారు.

# పాడి గేదెల మృత్యు ఘోష

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాంతమైన ఈ మండలంలో రబీ పంట పూర్తి కావడంతో పొలాలలో మిగిలిన గడ్డిని మేసేందుకు యజమానులు తమ పశువులను వదులుతున్నారు. వదిలిన పశువులకు కాపలా లేకపోవడంతో మేత కోసం పొలాల పై పడి తినుకుంటూ కొన్ని దారి తప్పుతుండగా, మరికొన్ని రోడ్డుపైకి వచ్చి ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. గరిడేపల్లి మండల శివారులోని రాయని గూడెం నుంచి అప్పన్నపేట వరకు సుమారు 7 పాడి గేదెలు వాహనాలు ఢీకొనడంతో మృత్యువాత పడ్డాయి. మరో రెండు గేదెలు తీవ్ర గాయాలై రోడ్డుపైనే విగత జీవిగా పడున్నాయి. మండలంలోని కీతవారి గూడెం శివారులో సర్వారం క్రాస్ రోడ్డు వద్ద కోదాడు మిర్యాలగూడ ప్రధాన రహదారిపై వాహనాలు ఢీకొని ఐదు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రస్తుతం పాడి గేదెలు చాలా విలువ కలిగి ఉంటున్నాయి. ఒక్కో పాడి గేదె 80 వేల నుంచి లక్ష 20వేల వరకు ధర పలుకుతుంది. ఇంత విలవగల గేదెలను కొనుగోలు చేసి వాటి ద్వారా లభ్యమయ్యే పాలను అమ్ముకొని వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గేదెల ధరతోపాటు పశుగ్రాసం ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. అంతేకాక ఇటీవల యంత్రాలతో పంటలను కోయిస్తుండడంతో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. దీంతో పశుగ్రాసం ధరలు మండిపోతున్నాయి. వీటిని భరించలేని కొంత మంది యజమానులు తమ గేదెలను పంట పొలాల్లో మేత కోసం వదిలి పెడుతున్నారు. గ్రామాల్లో పశువులకు పశుగ్రాసం అందే విధంగా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక పశుగ్రాసం కేంద్రాలను ఏర్పాటు చేసి యజమానులకు అందించాలని ప్రజలు కోరుతున్నారు. మేత కోసం వదిలిపెట్టిన గేదెలకు కాపలా లేకపోవడంతో అవి ఇష్టం వచ్చిన వైపు వెళ్తున్నాయి. ఈ క్రమంలో పాడి గేదెలు మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై కి వస్తుండడంతో ప్రమాదవశాత్తు భారీ వాహనాలు ఢీకొని మృత్యువాత పడుతున్నాయి. ఒకే రోజు ఏడు పశువుల వరకు వాహనాలు ఢీకొని చనిపోవడం మే కాకుండా మరో రెండు గేదెలు తీవ్ర గాయాలు కావటం అదికూడా గాయాలతో రోడ్డుపై విగత జీవులుగా పడి ఉండటం ఒకింత బాధను కలిగిస్తున్నాయి. గాయపడిన పశువులను కనీసం పట్టించుకునే వారే లేకపోవడంతో మండుటెండలో రోడ్డుపై గాయాలతో అలమటిస్తున్న గేదెలను చూసి అటువైపు వెళ్లే వాహన చోదకులకు మనసు చివుక్కుమనే పరిస్థితి కనిపిస్తుంది. ఇటీవల ఈ ప్రాంతంలో విపరీతంగా వాహనాలు ఢీకొని పాడి గేదెలు మృతి చెందుతున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాడి గేదెలను పోషించే యజమానులకు పాడి గేదెల కు జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పశువులను పెంచి యజమానులు ఎలాంటి కాపలా లేకుండా పశువులను వదిలిపెట్టడం సరైనది కాదని కాపలా లేని కారణంగానే పశువులు రోడ్డుపైకి వచ్చి భారీ వాహనాల ప్రమాదాలకు బలి కావడం జరుగుతున్న సంఘటనలకు అద్దం పడుతున్నాయి. రోడ్డుపై ఎక్కడైనా వాహనం ఢీకొని గేదెలకు గాయాలు అయితే సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు లేదా ఇతర అధికారులు చొరవ తీసుకొని గాయపడిన గేదెలకు చికిత్స అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మృత్యువాత పడిన పశువులను కూడా వెంటనే తొలగించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు. అంతేకాకుండా ఉదయం, రాత్రి పూట సమయాల్లో పశువులను కాపలా లేకుండా విడిచి పెట్టవద్దని ఈ విషయంపై గ్రామాల్లో యజమానులకు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి





చింతపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాలమేరకు పోలీస్ కళా బృందంఆధ్వర్యంలో చింతపల్లి పోలీస్‌వారు పోలేపల్లి రాంనగర్ గ్రామంలో మిషన్ త్రిబుల్‌ఆర్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలు, హెల్మెట్, సీటు బెల్టు ఉపయోగాల గురించి, సైబర్ క్రైమ్ మోసాలగురించి, మిషన్ పరివర్తన్, 108 సిబ్బంది సహకారంతో సిపిఆర్ గురించి శనివారం మాల్ వెంకటేశ్వర నగర్‌లోని జయా గార్డెన్స్‌లో వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించడానికి 108కు కాల్ చేయాలని, గుండెపోటు వచ్చినవారికి సిపిఆర్ తక్షణమే చేయాలని, దీనిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతానియమాలు పాటించాలని సూచించారు. ఆటోలో అనుమతి మేరకే ప్రయాణులకు తరలించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క డ్రైవర్ విధిగా కాకి దుస్తులను ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కేసులు తప్పవన్నారు. ప్రతి యేటా ఆటోలకు ఫిట్నెస్ సర్టిఫికెట్, అండర్ పొల్యూషన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని ఉండాలని, ప్రమాదాల నివారణకు అప్రమత్తతే సరైన విధానం అని ఎస్ఐ పేర్కొనన్నారు. ఇంటిదగ్గర కుటుంబం ఎదురు చూస్తుందని, వాహనదారునికి ఏమైనా జరిగితే కుటుంబం అనాథ అవుతుందని, రోడ్డున పడతారని ,ఆ విషయం తెలుసుకొని సురక్షితంగా వాహనాలు నడుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల ప్రజలు, వాహనదారులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీపై దోమలదాడి

- రోజు రోజుకూ పెరుగుతున్న దోమలు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..
- మరమ్మత్తుల్లో ఫాగింగ్ యంత్రాలు
- అధికారుల తీరుపై ప్రజల అసహనం

చండూరు,19ఏప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో ప్రజలపై దోమలు దాడి చేస్తున్నాయి. రోజురోజుకూ రెట్టింపు అవుతున్న దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అస్తవ్యస్తమన మురుగు కాల్వలకు తోడు నెలల తరబడి డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో అవి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. మున్సిపాలిటీలో 10 వార్డులలోనూ దోమలు విపరీతంగా ఉన్నాయని, పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని పట్టణవాసులు వాపోతున్నారు. సాయంత్రం కాగానే వీధుల్లో కూడా నిలబడే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో సాంత్రం అయ్యిందంటే ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలకాటుతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌వంటి విష జ్వరాలు ప్రభలి వ్యాధులతో ఎక్కడ ఆసుపత్రులపాలవుతామోనని పట్టణవాసులు భయపడుతున్నారు. వీటి బెడదనుండి తప్పించుకోవడానికి ప్రజలు మస్కిటో కాయిల్స్, లిక్విడ్ వంటివి వాడుతున్నా పెద్దగా ప్రయోజనం లేకపోగా, పేద ప్రజలకు ఆర్థిక భారంగా మారుతుంది. మున్సిపాలిటీ నిర్వహణలో దోమల నియంత్రణకు తీసుకుంటున్న నివారణ చర్యలు అంతంత మత్రంగానే వున్నాయి. ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు ఒకటి, రెండు వార్డులలో ఫాగింగ్ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ మున్సిపాలిటీలో ఫాగింగ్ నిర్వహణకు పెద్దగా ఖర్చు చేయక పోవడం చూస్తుంటే ప్రజల ఆరోగ్యంపై అధికారులకు ఏపాటి శ్రద్ధ ఉందో అర్థమవు తుంది.

**మరమ్మత్తుల్లో ఫాగింగ్ యంత్రాలు:**

మున్సిపాలిటీలో ఫాగింగ్‌కోసం రెండు మిషన్‌లు అందుబాటులో ఉండగా, అందులో ఒకటి సంవత్సర కాలంగా మరమ్మత్తులు చేయించకపోవడంతో వృధాగా పడివుంది. రెండవదికూడా పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో దానితో అప్పుడప్పుడు ఫాగింగ్ చేసిన అన్ని వార్డులలో ఫాగింగ్ చేయడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఫాగింగ్ యంత్రాలకు మరమ్మత్తులు చేయించి మున్సిపాలిటీలో దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్....**

ఇటీవల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలనకోసం వచ్చారున. అనంతరం బాలికల వసతి గృహం తనిఖీ చేశారు. అక్కడి పరిసరాల్లో దోమలు అధికంగా ఉండటాన్ని గమనించిన ఆమె వాటి నివారణకు వసతి గృహంలోని అనవసరమైన మొక్కలను తొలగించి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించడం జరిగింది. అధికారులు మాత్రం ఒక్కరోజు వచ్చి ఫాగింగ్ చేశారని, తరువాత మరోసారి చేయమని కోరినా వారు పట్టించుకోలేదని సిబ్బంది అంటున్నారు. ఈ సందర్భంగానే కలెక్టర్ మున్సిపాలిటీలోకూడా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ నేటీకీ అధికారులు చర్యలు తీసుకోకుండా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ పర్యటన ముగిసి చాలా రోజులు కావస్తున్నా దోమల నివారణకు అధికారులు ఎలాంటి చర్యల తీసుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కలెక్టర్ ఆదేశాలనే పట్టించుకోకపోతే సామాన్యుల ఫిర్యాదులకు ఎలా స్పందిస్తారని ప్రశ్నిస్తున్నారు.

**దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి: ..డాక్టర్ నాగిళ్ల నరసింహ,చండూరు పట్టణ ఆర్ఎంపి వైద్యులు**



మున్సిపాలిటీలో విపరీతంగా పెరిగిన దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి దోమలు వృద్ధి చెందకుండా చూడాలి. దోమలవల్ల విష జ్వరాలు వస్తాయనే భయం ఉంది. అధికారులు వెంటనే ఫాగింగ్ చేపట్టాలి.

**దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం: పుష్పలత,మున్సిపల్ కమీషనర్.**



దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీలోని పది వార్డులలో రోజుకు రెండు వార్డుల చొప్పున దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమలు ఆవాసాలుగా ఏర్పరుచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

# ప్రపంచవ్యాప్తంగా శాంతిని ప్రబోధించిన ఏసు క్రీస్తు

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 19

గుడ్ ఫ్రైడే సంధర్భంగా నల్గొండ పట్టణంలో జీసస్ ఫర్ రన్ కార్యక్రమాన్నితెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " ప్రపంచ వ్యాప్తంగా శాంతిని ప్రభోదించిన మహాత్ముడు యేసు క్రీస్తు అని ఆయన తెలిపారు. యావత్ మానవాళికి శాంతి , సౌభాతృత్వం , దయగుణం , ప్రేమ తత్వాన్ని ఆచరించడం బోధించిన మహాత్ముడు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైఎస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు దుబ్బా అశోక్ సుందర్ , మందాడి మధుసూదన్ రెడ్డి , సీనియర్ నేత కంచర్ల గోపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మహిళ తప్పిపోయిందని ఫిర్యాదు



హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణం లోని సుందరయ్య కాలనీ కి చెందిన మహిళ తన కుమారుడితో సహా వెళ్లి కనిపించకుండా పోయిందని భర్త ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కే బలరామిరెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య కాలనీకి చెందిన పిట్టల గోపి, రమ్య ,(26) దంపతులు కాగా వారికి ఒక కూతురు, కుమారుడు నవీన్ కుమార్ (18నెలలు,) సంతానం ఉన్నారని తెలిపారు. శుక్రవారం రమ్య బజారుకు వెళ్ళి వస్తానని తన 18 నెల కుమారుడి తో కలిసి బయ టకు వెళ్ళి తిరిగి రాలేదని ఆమె భర్త పిట్టల గోపి పిర్యాదు చేయడం జరిగిందని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో సింగిల్ విండో డైరెక్టర్ మృతి

కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కోమరబండ వై జంక్షన్ వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండల పరిధిలోని వాయాలసింగవరం గ్రామానికి చెందిన తెల్లబెల్లి సింగిల్ విండో డైరెక్టర్ నేరెళ్ల సైదులు సూర్యాపేట మార్కెట్ లో మామిడికాయలను అమ్ముకొని ట్రాక్టర్ పై తిరుగు ప్రయాణంలో గ్రామానికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కొమరబండ వై జంక్షన్ వద్దకు రాగానే రోడ్డు దాటుతుండగా వెనకగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమానాస్పదంగా మహిళా మృతి

నాగారం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన వట్టె భద్రమ్మ(53) రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందింది అని అటుగా వెళుతున్న కొందరు రైతు అచేతన స్థితిలో ఉన్న ఆమెను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి తెలిపారు. సంఘటన స్థలంలో పురుగుల మందు డబ్బా లభించిందని అన్నారు. బ్రతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి చిన్న కుమారుడు పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## మల్లేశ్వరి ఆత్మహత్య కారకులను శిక్షించాలి:

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:

దళిత మహిళ మల్లీశ్వరి ఆత్మహత్య కారకులని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆడేపు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన దళిత మహిళ ధర్మారపు మల్లీశ్వరి ఆత్మహత్య సంఘటన జరిగి ఐదు రోజులు పూర్తయినప్పటికీ ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గత ఆరు సంవత్సరాలుగా తనను శారీరకంగా వాడుకొని పెళ్లి విషయంలో తన కుటుంబ సభ్యులు, తన కుల పెద్దలు సహకారంతో , తక్కువ కులం అనే కారణంగా వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుని ఆత్మహత్య కారణమైన వారందరిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్, మల్లేపల్లి నరేందర్, తరి పెద్ద నాగయ్య, ఊరి వెంకటయ్య, బూడిద

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం



*మునగాల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

ముకుందాపురం ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో మునగాలకు చెందిన దేవరం .శ్రీనివాస్ రెడ్డి నిర్మల దంపతుల రెండవ కుమారుడు ఆకాష్ రెడ్డి జ్ఞాపకార్ధంగా ఆశ్రమంలోని వృద్ధులకు, శనివారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమకుమారుడి జ్ఞాపకార్ధంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి వృద్ధుల ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆశ్రమంలోని వృద్ధులకు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జి ఎస్ రెడ్డి సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, జ్యోతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



*మునగాల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మునగాల మండలం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం శనివారం చేశారు . ఈ సందర్భంగా మునగాల మండలంలోని కృష్ణానగర్ గ్రామశాఖ అధ్యక్షులు బేతం రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ యూత్ అధ్యక్షుడిగా నుకబత్తిని మధు, ఉపాధ్యక్షుడు గోవిందరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు గౌడ్,, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, కార్యదర్శిగా ఉదయ్ భానురెడ్డి లతోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్, నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్ భాయ్, ఆదేశానుసారం ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ముందుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు తీసుకువెళ్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం బలోపేతానికి కృషి చేయాలి



*మునగాల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ నిర్వహించారు ఈ డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏదైనా ప్రమాదవశాత్తు సభ్యత్వం తీసుకున్న కార్యకర్త మరణిస్తే ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందని రాబోయే రోజుల్లో తెలంగాణ లో తెలుగు దేశం పార్టీ పోటీలో నిలబడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసింది తెలుగు దేశం పార్టీ నేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బారి .లక్ష్మయ్య చెర్వుపల్లి. శ్రీను వీరబోయిన .వీరాస్వామి చెర్వుపల్లి .లింగయ్య అల్లి. చిన్న రామయ్య షేక్. అజీజ్ మియా వీరబోయిన .శ్రీను నారయ్య. కారంగుల పుల్లయ్య.వీరబాబు . నాగేశ్వరావు వెంకన్న పాపయ్య,పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ముందస్తు బడిబాట



*నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకుగాను గ్రామాల్లో ముందస్తుబడి బాట నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వము పాఠశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ముందస్తు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాస్తవంగా జూన్లో బడిబాట కార్యక్రమం చేపడతారు. కానీ ఈసారి ముందుగానే నిర్వహిస్తూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించుకునేందుకు కృషి చేస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల వివరాలను సేకరించి గృహాలకు వెళ్లి తల్లిదండ్రులను కలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానాలను విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న యూనిఫామ్ నోట్ పుస్తకాలు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులను పాఠశాలలకు రప్పించేందుకు కృషి చేస్తున్నారు. ఈనెల 23 వరకు బడిబాట నిర్వహించనున్నారు. చివరి పని దినం రోజున తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేయనున్నారు.

## జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన రేస్.



*కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 2025 సెషన్ 2 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం విడుదల చేసిన నేపథ్యంలో స్థానిక రేస్ మెడికల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించినట్లు కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను మెరుగుపరిచి వారి నుండి ఉన్నతమైన ర్యాంకులను సాధించడమే కళాశాల లక్ష్యంగా పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడకుండా విద్యార్థులకు అత్యుత్తమ బోధనను అందించే అధ్యాపకులచే కళాశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సైతం తమ కళాశాల ఇదే ఉన్నత ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్థాయిలో 3469 ర్యాంకు సాధించిన ఎస్ డి హుజైఫా, 4160 ర్యాంకు సాధించిన రోహిత్ రెడ్డి, 4635 ర్యాంకు సాధించిన ఎస్ దీక్షి త, 6253 ర్యాంకు సాధించిన సూర్య ప్రకాష్, 8241 ర్యాంకు సాధించిన కుషాల్ సాయి స్వరూప రెడ్డి లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి లో బడిబాట



*మునగాల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగా హై స్కూల్ , ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహిం చారు. గ్రామంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఇంటికి వెళ్లి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులను అవగాహన కల్పించారు. మన ప్రభుత్వ స్కూల్ ని మనం కాపాడుకుందాం అనే నినాదంతో విద్యార్థులతో ర్యాలీ తో ఇంటి ఇంటికి తిరిగి విద్యార్థులని స్కూలుకి పంపించే విధానాన్ని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అన్నపూర్ణ, ధనలక్ష్మి ్మ, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, ా నందిగామ సైదులు,




## బడిబాట ర్యాలీ



*నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించారు.జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామంలోని విద్యార్థిని విద్యార్థుల ఇంటింటికి తిరిగి ప్రైవేటు బడులకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు రావాలని కోరారు.ప్రభుత్వ బడిలో ఉన్న సౌకర్యాలను ఉచిత పుస్తకాలు, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం భోజనం లో వారానికి మూడుసార్లు గుడ్డు ,రాగి జావా ఇస్తున్నందున విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జి శారద, ఎం పుల్లయ్య ఉపాధ్యాయులు ఎం.వి చారి నారాయణ, నరేంద్ర, రజిని కృష్ణవేణి, కరుణ, కరుణాకర్ ప్రమీల సిఆర్పి నందిగామ రామారావ్ తల్లిదండ్రులు పోలంపల్లి బుచ్చయ్య, బండారు శోభారాణి, మండవ నాగమణి, మట్టపల్లి, మో లుగూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



*నడిగూడెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

పిఎసిఎస్ ఆధ్వర్యంలో అందిస్తున్న దీర్ఘకాలిక ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గోసుల రాజేష్ అన్నారు.శనివారం మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులైన మేకల గోవర్ధన్ కు మంజూరు అయిన ఋణం 8 లక్షల రూపాయల చెక్కును,రణబోతు సునీత కు మంజూరి అయిన 8 లక్ష రూపాయల చెక్కులను చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి, సీఈవో శ్రీనివాసరావు, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు.

*కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఇన్విజిలేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండున్నర నుండి 5:30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షలు ఆదివారం నుండి 26వ తారీకు వరకు జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును కచ్చితంగా తీసుకురావాలని లేనిఎడల పరీక్షలకు అనుమతించరని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెంట్ జి రాజు డిపార్మెంటల్ అధికారి మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**

**సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

*.భువనగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*

జిల్లాలో పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన పాదయాత్ర, కలెక్టర్ కార్యాలయం ముందు 29 న నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందాయని, జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, మూసిని సుందరీ కరణ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాటలతోనే పబ్బం గడుపుతుందని, మూసి సమస్యతో జిల్లాలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుచోట్ల భూ సమస్యలు ఉన్నాయని గత 10 సంవత్సరాలుగా ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదు. ఇంటి స్థలం కోసం ప్రజలు ఆందోళన బాట పడితే సానుకూలంగా వ్యవహరించకుండా పోలీసు బెదిరింపులు, అరెస్టులు చేస్తున్నారని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అతిగతి లేక మూలుగుతున్నాయని, వెంటనే జిల్లాలో ఉన్న సమస్యలు బస్వాపురం ప్రాజెక్టుకు సంపూర్ణమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తిచేసి జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలని మూషి కాలువ విషయం నుండి శాశ్వత విముక్తి కోసం జిల్లాలో అన్ని చెరువులు కుంటలు కాలువలోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని అందించె విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అనాజిపురం, బీబీనగర్, ఫైల్వాన్ పురం, వలిగొండ, గోకారం, ఇంద్రపాలనగరం, పోచంపల్లి, చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి మినీ రిజర్వాయర్లు గా చేయాలని,



దేవాదుల ఎత్తిపోతుల ప్రారంభించి నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలని అన్నారు. బునాది గాని కాలువ, ధర్మారెడ్డి కాలువ పనులు వెంటనే చేపట్టాలని, ఎయిమ్స్ ఆసుపత్రి లో పూర్తిస్థాయి వైద్యం అందించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, రేషన్ షాపులు లేని మధిర గ్రామాలకు రేషన్ షాపులు ఏర్పాటు, జిల్లాలో వక్ఫ్ భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని, అన్ని పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6రంటీలను అమలు చేయాలని, గ్రామాల్లో అంతర్గత లింకు రోడ్ల నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని, తదితర సమస్యల పరిష్కారాని కై సిపిఎం పార్టీ ఆఫీసు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు చేపడుతున్న పాదయాత్రను, కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో కేటీఆర్ ని కలిసిన చింత

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*


మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శనివారం తెలంగాణ భవన్ లో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 27 వ తేదీన వరంగల్ ఎలకతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లపై చర్చించారు. భువనగిరి నుండి రజతోత్సవ సభకు అత్యధిక స్థాయిలో యువకులు, మహిళలు, కార్యకర్తలు సిద్ధమైనట్లు తెలిపారు.



## భువనగిరి వార్త

# స్వర్ణగిరి దేవాలయంలో 22న గిరిప్రదక్ష

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రంమైన శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈనెల 22 మంగళవారం ఉ 6:15 లకు తిరుమల స్వర్ణగిరి గిరిప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు. గిరిప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులు వేకువ జామునే హిందూ సాంప్రదాయ దుస్తులలో విచ్చేసి స్వామివారి పాదాల వద్దకు చేరుకొని స్వామి వారి అనుగ్రహం పొందాలని, భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# కేటీఆర్ ని కలిసిన గాదే కవిత నరేందర్ రెడ్డిలు

*బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*



తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డిలు కలిశారు. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27వ తేదీ న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న గాదె కవిత నరేందర్ రెడ్డి లు కేటీఆర్ కు పుష్పగుచ్చం అందజేశారు. వరంగల్ సభ విజయవంతం చేసే విధంగా పనిచేయాలని తెలిపినట్లు చెప్పారు.

# మన ఊరు వెలగాలంటే ఊళ్లో బడిని వెలిగించాలి

*రామన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మన ఊరు వెలగాలంటే ఊళ్లో బడిని వెలిగించాలి అని మండల విద్యాధి . కారి గవ్వ జ్యోతి సూచించారు. మండలంలోని కుంకుడు పాముల గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మన ఊరుమనబడిమన బాధ్యత అనే కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని మార్కెట్ యార్డ్ వద్ద, ఉపాధి హామీ కూలీలు పని చేసే చోటు ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి వారిలో చైతన్యం కల్పించేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాల గురించి అనుభవం అర్హత కలిగిన ఉపాధ్యాయుల గురించి వారికి తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే ఆవశ్యకతను గుర్తుచేస్తూ ఊరులోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అందరూ సహకరించాలని, ఊరు బడిని కాపాడుకునేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్వంచ హరి కిషన్, ఉమారాణి, గ్రామ అఖిలపక్ష నాయకులు బొక్క యాదిరెడ్డి, రాములు, శ్రవణ్ కుమార్ రెడ్డి, కిషోర్, అంగన్వాడీ టీచర్ విజయ, ఆశా వర్కర్ వసంత గ్రామస్తులు పాల్గొన్నారు

## అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి



*గట్టుప్పల్,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

ఈ నెల 30న గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎస్‌విఎల్ ఫంక్షన్ హాల్‌లో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సన్నాహక సమావేశం టి.గోపాల్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తికోసం వేలాదిమంవది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలు అర్పించారని అన్నారు. ఈ ప్రాంత సిపిఎం నాయకులు ఉధ్యమంలో అగ్రభాగాన ఉండి అమరులయ్యారని అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించేలా మూడు నల్ల చట్టాలు తీసుకు వచ్చిందని,కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్‌లు మార్చిందని ఆరోపించారు.కేంద్రప్రభుత్వం అన్నింటికి ధరలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి డిమాండ్ చేశారు.అమరవీరుల ఆశయాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ నెల 30న గట్టుప్పల్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని,పారీ కార్యకర్తలు,సానుభూతిపరులు, అమరవీరుల కుటుంబాలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,జిల్లా కమిటిసభ్యులు చాపల మారయ్య, సీనియర్ నాయకులు టి.గోపాల్‌రెడ్డి,సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ,గట్టుప్పల మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్,కర్నాటి సుధాకర్,అచ్చిన శ్రీనివాస్,మునుగోడు మండల కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి,వల్లూరి శ్రీశైలం,టేకుమెట్ల కృష్ణ,యాదగిరి,నరసింహ,బండారు కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో చురుకుగా జన చైతన్య యువజన సంఘం



*కొండమల్లేపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బాలునాయక్,ఎస్పీ శరత్‌చంద్రపవార్,ఏఎస్పీ మౌనిక,సిఐలు,ఎస్ఐలు,ఇతర పోలీస్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో కొండమల్లేపల్లి పోలీస్‌వారి పిలుపు మేరకు హెల్త్ క్యాంపులో గుమ్మడవల్లి జన చైతన్య యువజన సంఘం పాల్గొన్నారు.అనంతరం హెల్త్ క్యాంపును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతోపాటు సమాజ సేవలో పోలీసులు ముందుంటారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి పోలీస్‌శాఖ తరుపున వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గిరిజనులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.అన్నిరకాల స్పెషలిస్టు వైద్యులతో వైద్యశిభిరాన్ని పోలీస్‌వారు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రజల రక్షణకే పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు.అనంతరం వైద్య శిభిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం సభ్యులు ఫయాజ్,శంకర్,నరసింహ,మహేష్, శ్రీశైలం,శివ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎంఈవో



*చింతపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

మంచి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.మండల పరిధిలోని హోమంతాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూపాటి రమేష్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటగా గ్రామాలలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ఉపాదిహామీ కూలీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య,చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదివించి ఆర్థికంగా నష్టపోవద్దని,ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత చదువులు చదివిన ఉపాధ్యాయులతో బోధన,రెండు జతల డ్రెస్సులు,పుస్తకాలు,వారానికి మూడు గుడ్లతో భోజనం,రాగిజావ, విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం, గ్రంధాలయం,మంచి క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వపాఠశాలకు పంపాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తున్నందున విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.8,9,10 తరగగతుల విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపల్లిలో చేరాలని,వారికి హాస్టల్ వసతి కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీగ్రామ్,మల్లేశం,వెంకటయ్య, ఉషారాణి,నాగరాజు, జయశ్రీ,సందర్య, వరలక్ష్మి,గ్రామస్తులు చంటి,మల్లేష్,సైదులు,లాలు, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం



*గట్టుప్పల్,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గట్టుప్పల్ మండలంలో బిజెపి శ్రేణులు శనివారం నిరసన తెలియజేస్తూ మండల అధ్యక్షులు రావుల యల్లప్ప ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,మండల ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్,జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు కాంపె దుర్గయ్య,జిల్లా చేనేత విభాగం సహ కన్వీనర్ కొంగరి పాండు,191బూత్ ప్రెసిడెంట్ తిరందాసు ఆంజనేయులు,సీనియర్ నాయకులు వర్కల సత్యనారాయణ,గంజి శంకర్,తిరందాసు చక్రపాణి,కర్నాటి వెంకటేశం, మాదగోని బిక్షం,పెందం శ్రీను,ఇడం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లీశ్వరి ఆత్మహత్మకు కారణమైన వ్యక్తికి ఉరిశిక్ష విధించాలి

*చింతపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

నిడమనూరు మండలం బొక్కమంతలపహాడ్ గ్రామానికి చెందిన దళిత బిడ్డ మల్లీశ్వరి ఆత్మహత్మకు కారణమైన జానారెడ్డికి ఉరి శిక్ష విధించాలని ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మల్లేశ్వరికి నివాళులర్పించారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ బొక్కమంతలపహాడ్ గ్రామానికి చెందిన దళిత బిడ్డ మల్లీశ్వరి అదే గ్రామానికి చెందిన జానారెడ్డి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారని, జానారెడ్డి మల్లిశ్వరిని పెండ్లి చేసుకుంటానని నమ్మించి,తనను కాదని వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడన్నారు.విషయం తెలిసిన ఆమె మనస్తాపానికి గురై ఈ నెల 13న హైద్రాబాద్ హాస్టల్‌లో అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.తన చావుకు కారణమైన 9 మందిని వారిపేర్లు మెసేజ్ పెట్టిందని తెలిసిందన్నారు. మల్లీశ్వరి చావుకు కారణమైనవారికి ఉరిశిక్ష విధించాలని,మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలని ,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,50లక్షల అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భావండ్లపల్లి చెన్నయ్య,ఎంఎస్ఎఫ్ నాయకులు నల్ల శ్రీకాంత్ జాంభవ్,ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి రాధాకృష్ణ,ఆరెకంటి జగన్,నల్లకాశయ్య,పెద్దయ్య,ఎర్ర కిరణ్, జంగయ్య, సత్యనారాయణ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## వెంకటేష్‌కు ఘనంగా సన్మానం



*చండూరు,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ పెళ్లిరోజును పురస్కరించుకొని శనివారం పలువురు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,అబ్బనబోయిన అంజయ్యయాదవ్,గుండెబోయిన శ్రీనివాసులు,కర్నాటి వెంకటేశం,మామిళ్ల కిరణ్‌కుమార్, పనస సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మాసంపై అవగాహన కార్యక్రమం



*చండూరు రూరల్,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోగల బంగారుగడ్డ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ హాజరై గర్భిణీ స్త్రీలు,బాలింతలు,కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమతుల ఆహారం,వేసవికాలంలో ఎండ వేడిమికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూఎస్ పార్వతమ్మ,భాగ్యలక్ష్మి,సుహాసిని,పంచాయతీ కార్యదర్శి కోటయ్య,ఏఎన్ఎం కిరణ్‌కుమారి,ఆశాలు సఫియా,వివోఏలు అరుణ,అమృతమ్మ,తల్లులు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ మృతి బాధాకరం



*చింతపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

గుర్రం వెంకటేష్ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు నేనవాత్ బాలు నాయక్ అన్నారు.మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన గుర్రం వెంకటేష్ మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే బాలునాయక్ వారి స్వగృహంలో వెంకటేష్ భౌతికకాయానికి

నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వారి వెంట నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజీ సర్పంచ్ గుర్రం జగన్,బొంత వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల వెంకట్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బార్ల నాగయ్య,వైఎస్ కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు..

**చూసి చూడనట్లు అధికారుల యంత్రాంగం**

**ఎమ్మార్వో ఆఫీస్ లో నిత్యం వెలుగుతున్న విధిలైట్లు.**

**కేతేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి**

ఏప్రిల్ 19 ప్రభాతవార్త కేతేపల్లి :

కేతేపల్లి మండలం గ్రామంలో రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నాయి అని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు, వీధి దీపాలు నిరంతరం వెలగడం వల్ల విద్యుత్ వృధా అవుతుంద ని వీధి దీపాల నిత్యం వెలగడం వల్ల వాటి జీవిత కాలం కూడా తగ్గుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు, విద్యుత్ దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఉన్నా కూడా వాటికి బంధు చేసే పరిస్థితులు లేవని అన్నారు, అధికారుల నిరక్ష్యము లేక సిబ్బంది ఆలస్యము కూడా తెలియడం లేదని అన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు రాత్రి వేళలో మాత్రమే వెలిగే విధంగా చూడాలని అలాగే ప్రజాధనం వృధా కాకుండా చూడాలని గ్రామస్తులు తెలిపారు.



# ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం

ఏప్రిల్ 19 ప్రభాతవార్త నకిరేకల్ :

బడిబాట కార్యక్రమంలో ఈరోజు మంగళపల్లి గ్రామంలో ప్రాథమిక హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో ప్రైవేట్ బడులకి వెళ్లె విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న



మౌళికవసతుల గురించి వివరించి, మీ పిల్లలని ప్రభుత్వ బడులకు పంపించాలని సూచించిన వేముల వీరేశం, అనంతరం గంగాధర్ రావు, మాట్లాడుతు హైస్కూల్ లో మోడ్రన్ టాయిలెట్స్ ఇతర మౌలిక వసతులకు ఇదువరకె సుమారు పదిలక్షల నిధుల కేటాయించి నందుకు ఎమ్మెల్యేకి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు,అదేవిధంగా అంగన్వాడీ కేంద్రానికి ఇంకొన్ని నిధులు కేటాయించాలని వారు ఎమ్మెల్యేని కోరగ వారు వెంటనే స్పందించి ఎస్టిమేషన్ వేపియాలని సదరు అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ఎంఈఓ బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాచుపల్లి గంగాధర్ రావు, ఉపాధ్యాయుల సిబ్బంది, నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిదైద రవీందర్

నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 19

నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన పల్లెబోయిన లెనిన్( స్కైలాబ్) యాదవ్కుమార్తె మరియు వర్రె అంజి బాబు యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలపాటి రవీందర్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, రంగు వీరయ్య, ప్రవీణ్ రెడ్డి,నవీన్,ముద్ద విజయ్, మహేష్, నాగరాజు, గిరి, హరీష్, సురేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు



# వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

శాలిగౌరారం. ప్రభాతవార్త. ఏప్రిల్ 19

శనివారం శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్స వ వేడుకలు నిర్వహించడం జరిగిందిఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ పాఠశాల వార్షిక రిపోర్ట్ ను చదివారు, వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల అభివృద్ధి కొరకు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వివరించారు మరియు విద్యార్థులు వివిధ వేషధారణలో, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యారాణి, చిత్తలూరి సత్యనారాయణ , దామెర్ల కృష్ణయ్య, కేతేపల్లి శ్రీను, కుక్కడపు శ్రీనివాసు, శ్రీరాములు, స్రుజన,సంధ్య, సంగీత, అనురాధ, శ్వేత, మల్లేష్, రాధ, జెబున్నీసా,ఆంజనేయులు, యూనుస్, రవి, వేణు, సరస్వతి, పావని, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల విజయాన్ని అభినందించిన మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19

నార్కట్పల్లి మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుతమైన విజయాన్ని ఏడుగురు చిన్నారులు సాధించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ విజయం సాధించిన విద్యార్థులను కలిసి



అభినందనలు తెలియజేశారు.చెరువుగట్టు గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఈ విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత విద్యకు అడుగులు వేస్తుండడం గర్వకారణమని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గతంలో తాము నిర్వహించిన సేవా కార్యక్రమాలు ఫలితాలు ఇస్తున్నాయని, ఇది ఎంతో ఆనందదాయకమని తెలిపారు.గ్రామంలో చదువు అన్నదానిపై అవగాహన పెరిగింది. నేడు మన విద్యార్థులు గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశం పొందడమే దీనికి నిదర్శనం. వీరి ఉన్నత విద్య కోసం నేడు కూడా అన్ని విధాల సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాను" అని చెప్పారు.స్థానికులు ఈ సందర్భంగా బాలకృష్ణ సేవల్ని గుర్తుచేసుకొని ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19

మాంద్ర గ్రామానికి చెందిన దాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గారి తల్లి గారు దాసిరెడ్డి పిచ్చమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఎంపీటీ సి ల ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి గారు, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గారు, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ గారు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఐ సమద్ గారు, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్

191998. సంవత్సరానికి చెందిన నెమ్మాని గ్రామ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు నార్కట్పల్లిలో శబరి గార్డెన్స్ లో



పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అలనాటి బాల్య స్నేహితులని కలుసుకొని సరదాగా గడపడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు ఒకరికొకరు ఆప్యా యంగా పలకరించుకుని సంతోషంగా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు. దశరథ రెడ్డి. లింగా చారి. విద్యాసాగర్. వెంకటయ్య. బ్రహ్మచారి. కృష్ణారెడ్డి. ధర్మారెడ్డి. గిరిజాపతి. రంగయ్య. తదితల అధ్యాపకులు పాల్గొన్నారు. భాస్కర్ రెడ్డి. సత్తిరెడ్డి. వెంకటేశ్వర్లు. సంధ్య. శారద. రవి. గణేష్. శ్రీను. పద్మ. శోభ. లింగారెడ్డి. మురళి. రమేష్. వరప్రసాద్. తదితర పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం జ్ఞాపికలను అందజేశారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మహిళా క్రీడాకారిణులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19

కళింగ విశ్వవిద్యాలయం ఒడిస్సా వేదికగా జరగనున్న ఇండియన్ యూనివర్సిటీస్ ఎంపికలకు మహిళా విభాగం 100 మరియు 200



మీటర్ల పరుగు పందానికి సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల నల్లగొండ విద్యార్థిని ఎన్ ప్రవళిక ఎంజియూ కు ప్రాతినిథ్యం వహించనున్నారు. శనివారం ఉదయం విశ్వవిద్యాలయంలో జరిగిన ఎంపికల్లో ప్రవళిక 100 మీటర్ల పరుగు పందెంలో 12.30 సెకండ్లలో, 200 మీటర్ల 25.60 సెకండ్లలో పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎంపికల్లో స్పోర్ట్స్ బోర్డ్ జాయింట్ సెక్రటరీలు డా రామావత్ మురళి డా శ్రీనివాసరెడ్డి, ఆచార్య సోమలింగం, డి.లింగం ఎం పవన్ కుమార్లు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 19


నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు చిరుమర్తి లింగయ్య జన్మదిన సందర్భంగా నేడు ఉదయం 9:30 నిమిషాలకి నార్కెట్పల్లి మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కేక్ కటింగ్ చేయడం జరుగుతుంది కావున నార్కెట్పల్లి మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు ఈ యొక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు నార్కెట్పల్లి మండల పార్టీ అధ్యక్షు డు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి.

# యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త ఏప్రిల్ 19.*

శనివారం ఆయన హైదరాబాద్ నుండి సన్న బియ్యం ,త్రాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. వానాకాలం పంట ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే యాసంగి సీజన్ లో అదనంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని,ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే రైతులు ప్రైవేట్ గా ధాన్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతున్నదని, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభాకు ఆహార భద్రత సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13



వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా అందించే త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాగు నీటి సరఫరా లో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.త్రాగు నీటి సరఫరా నిర్వహణ కు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మండల కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుముల (హాలియ) తహసీల్దార్ కార్యాలయం నుండి హాజరుకాగా, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జ్ అధికారి హరీష్ హాజరయ్యారు.

# భూ భారతి చట్టం నిజంగా రైతులకు చుట్టం

*పెద్దవూర ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ భూభారతి చట్టం (భూముల హక్కుల రక్షణ చట్టం 2025) పై అవగాహన సదస్సు ను మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, రైతులందరూ భూభారతి చట్టాన్ని పెద్ద మనసుతో స్వీకరించాలని, ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ,ధరణిలో ఉన్న సమస్యలన్నిటికి పరిష్కారం భూ భారతి ద్వారా లభిస్తుందన్నారు. అధికారులు భూ భారతి చట్టంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ధరణి వల్ల రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతిని అమలు చేయడం జరిగిందని, అందులో మొట్టమొదటి మండలం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ అని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగిందని, రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూ భారతి లో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని, భూములకు హద్దులను నిర్ణయించేందుకు సర్వేయర్ల ద్వారా జియో కోఆర్డినేట్ ఏర్పాటు చేసే వెసులుబాటు చట్టంలో ఉందని, భూ భారతిలో భూములకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్ రికార్డు చేయడం జరుగుతుందని, ఈ ఆన్లైన్ రికార్డర్ శాశ్వతంగా పనికొస్తుంది తెలిపారు.భూములను సర్వే చేసేందుకు గతంలో రైతులు, అధికారులు తహశీల్దార్లు చాలా ఇబ్బందులు పడేవారని,భూ భారతి ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే లైసెన్స్డ్ సర్వేయర్ పద్ధతిని తీసుకురానున్నదని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని,



అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో మాదిరి భూముల సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, గతంలో ధరణిలో సాంకేతిక సమస్యలు, సర్వర్ డౌన్ సమస్యలు ఉండేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ధరణిలో 4000 కు పైగా కోర్రి టేబుల్స్ ఉండేవని ,ఇప్పుడు భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని,ఇప్పటివరకు 2020 అక్టోబర్ వరకు ఉన్న సాదా బైనామాల పై ఆప్పీలు పద్ధతి ఉండేది కాదని, ఇప్పుడు భూ భారతిలో ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.అంతేకాక చట్టంపై అన్ని విభాగాలు, నియమ, నిబంధనలను పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ బ్ అమిత్ మాట్లాడుతూ ధరణి ద్వారా ప్రజలకు మేలు చేసే అవకాశం అధికారులకు కూడా ఉండేది కాదని, అలాంటిది భూ భారతి వల్ల రైతులకు మేలు చేసేందుకు వెసులపాటు ఉందని అన్నారు. చట్టం లోని ముఖ్యమైన అంశాలను ఆయన రైతులకు వివరించారు .విభాగాలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, అబిడి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బుగిరి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు.

# హైదరాబాద్ లో నల్లగొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

*నల్గొండ. ప్రభాతవార్త .ఏప్రిల్ 19*

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ పై మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత భావి భారత కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం రాజకీయ కుట్ర వేధింపులకు నిరసనగా ఈడి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమానికి వెళ్తుంటే లితీ స్టేడియం దగ్గరలో నల్లగొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి కార్తీక్ ని, జనరల్ సెక్రటరీ కంచర్ల ఆనంద్ రెడ్డి ని, నల్లగొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేజులి సతీష్ ని, కనగల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన సతీష్ ని అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్ కి తరలించడం



# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన వి ఎంఈఓ నరసింహ నాయక్

*ఏప్రిల్ 19 ప్రభాత వార్త:*



తిప్పర్తిఉన్నత విద్యార్హతలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తిప్పర్తి మండల విద్యాధికారి పానుగోతు నరసింహ నాయక్ అన్నారు శనివారం తిప్పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బడిబాట కార్యక్రమంను ఆయన ప్రారంభించి మాట్లాడారు గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం ,ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు టై ,బ్యాడ్జి ,బెల్ట్, డైరీ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు పదవ తరగతి పరీక్షల్లో మండలంలోనే అగ్రగామిగా నిలుస్తున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, బిక్షపతి, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ ,జ్యోతి, హేమీమా, మెర్సి ప్రభావతి, వెంకటయ్య, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించేలా కృషి చేయాలి

*పెద్దవూర ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



విద్యార్థులు ఉన్నత విద్యా ప్రమాణాల సాధించేలా కృషి చేయాలని ఎంఈఓ తరి రాము ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం శ్రీబీళీ వెల్మగూడెం కాంప్లెక్స్ పరిధి లోని ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ విద్యా సంవత్సరంలో జరిపిన కార్యక్రమాలను, అనుభవాలను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది..వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులని పెంచుకొని నాణ్యమైన విద్య అందించాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల సమయంలో ఇంగ్లీషులో మాట్లాడుతూ పిల్లలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఆంగ్లం లో మాట్లాడేలా తయారు చేయాలని, విద్యార్థులు ఉన్నత విద్యాప్రమాణాలను సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ కు పౌర సరఫరాల శాఖ డి టి ఆపన్న హస్తం

*నల్గొండ. ప్రభాతవార్త .ఏప్రిల్ 19*

పుట్టుక తో మానసిక వికల్పాగుడైన ఓ అనాథ బాలుడి పట్ల అసాధారణ కారుణ్యం చూపారు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్. వివరాల్లోకి వెళ్తే..నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అంబారీ పేట కు చెందిన ఓ కుటుంబం శనివారం నాడు నల్గొండ కలెక్టరేట్ కు ఓ పని నిమిత్తం వచ్చారు.విధి నిర్వహణ లో ఉన్న పౌర



సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ వారిని వారితో పాటు ఉన్న ఓ పసి వాణ్ణి గమనించారు.వారికి అల్పాహారం కోసం ఆహ్వానించగా..బాలుడు(సృజన్) నడవడలేదని,పుట్టుక తో నే మానసిక వికలాంగుడని బాలుడి చిన్నాన్న నరేశ్ తెలిపారు.దీంతో ఆ బాలుడి స్థితి కి చలించిన “మాచన“ సృజన్ కు పూర్తి స్థాయి చికిత్స ఉచితం గా అందజేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో ఉన్న న్యూ లైఫ్ హోమియో కేర్ వైద్యులు డాక్టర్ గద్దె సుభాష్ చందర్ తో మాట్లాడారు.బాలుడి దీన స్థితి గురించి వివరించారు. సృజన్ కు పూర్తి ఉచిత చికిత్స అందించాలన్న తన సంకల్పాన్ని తెలియజేశారు.రఘునందన్ నిర్ణయాన్ని సుభాష్ చందర్ స్వాగతించారు. మాచన రఘునందన్ మానవత్వం పట్ల సృజన్ నాయనమ్మ హర్షం వ్యక్తం చేశారు.సామాజిక బాధ్యత గా తను ఈ నిర్ణయం తీసుకున్నట్టు రఘునందన్ వివరించారు.

# పారిశుద్ధ్యమా నీ జాడెక్క



ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు

*మోట కొండూరు ఏప్రిల్ 19ప్రభాత వా*

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై మురికి నీరు రోడ్లపైకి వస్తుండటంతో దుర్గంధం వెదజల్లి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు, ఈగలు విజృంభించడంతో రోగాల బారిన పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లు మురికి నీటి కాలువలుగా మారుతున్నాయి. ఇళ్ల నుంచి వచ్చే మురికినీరు, అలాగే వర్షం నీరు రోడ్లపైనే నిలవడంతో రోడ్లు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్నది. వీధుల్లో చాలావరకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని పరిస్థితి ఉంది. ఫలితంగా మురికి నీరు, వర్షం నీరు రోడ్లపైనే నీరు నిలిచి బురదమయంగా మారి దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నరు ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గంధమల్ల రిజర్వాయర్, గొలుసు కట్టు చెరువులకు సాగునీరు కోసం త్వరలో సి. ఎం. శంకుస్థాపన: ఎమ్మెల్యే అయిలయ్య

*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

త్వరలో గంధ మల్ల రిజర్వాయర్, రాజంపేట మండలంలో గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చుకుంటానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజపేటలోని అత్యధిక గృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు వస్తాయని తెలిపారు. ప్రకృతి కన్నెర్ర చేసి పిడుగుపాటు వల్ల నష్టపోయిన రేణిగుంట చల్లూరు గ్రామాల రైతులను వెంటనే ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఆందోళన చెందొద్దని ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ ప్రకృతి విపత్తు కింద ప్రత్యేక నిధులు



మంజూరీ చేసి రైతు కుటుంబాలకు అందజేయనున్నట్లు చెప్పారు. నష్టపోయిన వరి పంటలు, మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడినట్లు చెప్పారు. రాజపేట మండలం లో మల్లయి చెరువు కాలువ పనులకు ,తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు..రాజపేట మండలం బేగం పేట, రేణికుంట గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే పోలీస్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. మన ఇసుక ను మనం కాపాడుకోవాలని, ఇంటి నిర్మానానికి సంబంధించి అవసరం ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని ఇసుకను ఉపయోగించుకోవలన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాల వారికి బియ్యం, ఆర్థిక సాయం, పేద యువతి వివాహానికి 5000 రూపాయలు అందించే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం జరుగుతుందని బీర్ల ఎల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజుగౌడ్, మాడోత్ రాములు నాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రేగు సిద్ధులు, నమిల కేదారి, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, నాగిర్తి రాజిరెడ్డి, జెల్ల బిక్షపతి గౌడ్, జాల పాండరీ, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేందర్, గౌరబక్కులు, ఆర్కాల గాల్ రెడ్డి, చల్లూరు సుధాకర్, రావుల హరిబాబు, ఆముకుంట రంగ నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సర్కారు బడిలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

*గరిడేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి చత్రు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం ఆయన ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదువు పూర్తయిన విద్యార్థులకు పై చదువుల కోసం ప్రభుత్వ పాఠశాలలోనే చేరడం ద్వారా మంచి విద్య లభించడమే కాక వారి భవిష్యత్తుకు మంచి పునాదులు ఏర్పడతాయని తెలిపారు. ముందస్తు పడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం



కల్పిస్తున్న వసతులను, పథకాలను, విద్యార్థులకు ప్రత్యేకంగా అందిస్తున్న పోషకహారాల విషయాలపై ఆయన వివరించారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి అంటూ నినాదాలు ఇస్తూ ముందస్తు బడిబాట ర్యాలీని నిర్వహించారు. మండలంలోని గడ్డిపల్లి, సర్వారం, తాళ్ల మల్కాపురం, మంగాపురం, కీత వారి గూడెం, కాల్వపల్లి, గార కుంట తండా, గరిడేపల్లి లోని తుంబాయి గడ్డ, గుండాల మిట్ట గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ముందస్తు పడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, బుచ్చిరెడ్డి, సాయిలు, సత్యనారాయణ, నాగేందర్, హుస్సేన్, వినిలా రాణి, శోభన, ధనలక్ష్మి శ్రీ, కిషోర్ బాబు, దీప్తి, సౌజన్య, ముత్యాలరావు, రాజారావు, వీరబాబు, ఉమా, గోవిందు, బాలస్వామి, నాగేశ్వరరావు, సిఆర్పిలు రాతికింది రామకృష్ణ, అశోక్ కుమార్, రాములు, వెంకటేశ్వర్లు, ఉమా తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

### యేసుక్రీస్తు మరణం లోక ప్రజల కోసమే

*కొండమల్లేపల్లి,19ఏప్రిల్,ప్రభాతవార్త:*

యేసు క్రీస్తు చూపిన ప్రేమ కరుణ, శాంతి మార్గంలో ప్రజలంతా నడవాలని సందేశాన్ని ఇస్తూ పాస్టర్లు విశ్వాసులతో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం రన్ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీస్తు ప్రేమ, శాంతి, ఐక్యతను ప్రతిబింభించేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ ర్యాలీలో అనేకమంది పాస్టర్లు ముఖ్య అతిథులుగా హాజరై కార్య క్రమాన్ని ప్రారంభిం చా రు. నిర్వాహకులు సమా జానికి జీసస్ సందేశాలను అందిస్తూ నాలుగు కూ డల్లలో తిరుగుతూ క్రీస్తు మాటలను ప్రకటిం చారు. సిలువపైన క్రీస్తు మరణించింది లోకం లోని ప్రజలకోసమేనని ప్రకటించారు .కొండ మల్లేపల్లితో పాటు పరిసర ప్రాంత పాస్టర్లు, సం ఘాల వారు ఈ ర్యాలీలో ఉత్సా హంగా పాల్గొని తమ విశ్వాసాన్ని చాటారు. పాటలు, ప్రార్థన లు, యేసు ప్రభువు పేరుతో నినాదాలు చేస్తూ క్రమశిక్షణతో ఐక్యతతో కూడిన ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ





కార్యక్రమంలో పాస్టర్లు కోనేరు ప్రభు ప్రసాద్, యేకుల సామేలు ,దేవకకు మారన, ఎలీష, శ్యాంసన్, క్రిస్టఫర్, అమృతం, శాలెం, జక్రయ, వంశి, పరమేష్, దామోదర్, యేకుల సురేష్, రాజు, సల్మాన్ రాజు, అలెగ్జాండర్, శ్రీను, యాదగిరి, కాంతమ్మ, పద్మ, అనిత కుమారి, యువతి, యువకులు, పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలి



*నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

విద్యార్థిని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైన ర్ వీరవెల్లి శ్రీలత అన్నారు, శనివారం నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై ఆమె విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు, ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు, ప్రతి విద్యాలయాల్లో కూడా పిల్లల మార్పు కోసం డిజిటల్ తరగతులను నిర్వహిస్తు సాంకేతికంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు, చదువుకునే విద్యను కష్టంతో కాదు ఇష్టంతో నేర్చుకోవాలని తెలిపారు, విద్య ఒక్కటి ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చు అని అన్నారు, తల్లిదండ్రుల్ని గురువుల్ని ఎల్లవేళలా గౌరవిస్తూ నైతిక విలువలు పాటించాలని పేర్కొన్నారు, జాపకశక్తి మెలకువలను వివరిస్తూ వేసవి సెలవులు సమయాన్ని వృధా చేసుకోకుండా విద్య నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారుఅబ్దుల్ కలాం , సీతల్ దేవి యొక్క జీవిత చరిత్రలు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళితు సమాజానికి దేశానికి ఉపయోగపడివ మంచి విద్యార్థులుగా రూపొందుతారని తెలిపారు, ఇంపాక్ట్ కోట్రైనర్ మాశెట్టి విశాల విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు ఆరోగ్యము తినే ఆహారము ఎంతో ముఖ్యమని వివరించారు , ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డీన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

*నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త*







నేరేడుచర్ల లయన్స్ క్లబ్ 202526 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారుఅధ్యక్షులుగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ యూసుఫ్, కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, యారవ సురేష్ ,గ్యాట్ కన్వీనర్లుగా రాచకొండ శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, చిత్రంవిశ్వనాథం లుఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి చల్ల ప్రభాకర్ రెడ్డి బట్టు మదులు వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో కొణతం కృష్ణారెడ్డి, సుంకరక్రాంతి కుమార్, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, ములగుండ్ల వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, రాచకొండ విజయలక్ష్మి శ్రీ, కోటేశ్వరరావు, శంకరాచారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ షురూ

### 21న నామినేషన్ల స్వీకరణ

### 25న బార్ అసోసియేషన్ ఎన్నిక

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ 2025 26 సంవత్సరపు కొత్త కార్యవర్గ ఎన్నిక కొరకై శనివారం ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘ వరావు, వట్టికూటి అంజయ్య లు ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ఓటర్ల జాబితాను బార్ అసోసియేషన్ నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించారు. ఈనెల 21 ఉదయం 11 గంట ల నుండి 22 సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అలాగే 23 న ఉదయం 11:30 నుండి 1:00 వరకు నామినే షన్ల పరిశీలన ఉంటుందని, తిరిగి మధ్యాహ్నం 1:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంద ని పేర్కొంటూ ఎన్నికల అధికారులు షెడ్యూల్ విడుదల ప్రకటించారు. ఈనెల 25 వ తేదీ ఉదయం 11 గంట ల నుండి మధ్యా హ్నం 2 గంటల వర కు బార్ అసోసియే షన్ ఎన్నికలు నిర్వహిస్తామని అదే రోజు మధ్యా హ్నం 3:30 నుండి 5 గంటల వరకు ఓట్ల కౌంటింగ్ తదుపరి విజేతల ప్రకట న ఉంటుందని వారు ఒక పత్రిక ప్రకట నలో తెలిపారు

## నిర్ణీత సమయంలోగా వేతన ఒప్పందం జరగాలి

### -రాష్ట్ర ప్రధానకార్యదర్శి అంజిబాబుయాదవ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



పట్టణంలోని బార్‌బాయిల్డ్ మోడ్రన్ రైస్‌మిల్, అయిల్, దాల్‌మిల్ వర్కర్స్ (దినసరికూలీ) వార్షికవేతన ఒప్పందం మే మొదటి వారంలో జరగాలని టిఎన్‌టియుసి అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పట్టణ రైస్‌మిల్ డ్రైవర్ల సంఘం యూనియన్ అధ్యక్షులు ముక్కెర అంజిబాబుయాదవ్ అన్నారు. శనివారం స్థానికంగా అయన పట్టణ అధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్‌రావుతో కలిసి తమ సంఘ కార్యవర్గ సమావేశంలోఅయన మాట్లాడుతూ తమ అనుబంధ సంఘం అధ్వర్యంలో దినసరి కూలీల వేతన ఒప్పంద గడువు ఈ ఏడాది జనవరి31 నాటికి ముగిసినప్పటికీ, తమ సంఘం అధ్వర్యంలో అయా మిల్లర్స్ యూనియన్‌కు తమ సంఘంతో కలిసి సంయుక్తసమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా వారు ఈనెల 11న సమావేశం ఏర్పాటు చేశారన్నారు. తమ సంఘ ప్రతినిధులతో వేతన ఒప్పంద సమావేశానికి వెళ్లిన తమ ప్రతినిధులతో మిల్లర్స్ అసోసియేషన్ యూనియన్ వారు సిఐటియు, బిఅర్‌ఎస్‌కెవిలకు సంబంధించిన ప్రతినిధుల నుండి ఎలాంటి డిమాండ్ నోటీసులు అందనందున తాము మీ సంఘంతో వేతనఒప్పందం చేసుకోమని చెప్పారన్నారు. దీంతో కొంత సమయం కావాలన్నా మిల్లర్ల సూచనలను పరిగణలోకి తీసుకున్న తామువారు ప్రతిపాదించిన విధంగా మే మొదటి వారంలో వేతన ఒప్పందం జరిగేలా ఒప్పుకున్నామని, అందుకు భిన్నంగా మిల్లర్స్‌యాజమాన్యం వ్యవహరిస్తే తాము కార్మికశాఖ సంప్రదించి తదుపరి కార్యాచరణను ప్రతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వెంకన్న, శంకర్, సైదులు, హుస్సేన్, పిచ్చయ్య, అంజయ్య, నాగేందర్, వెంకట్‌రెడ్డి, సంధ్య, పద్మ, కరుణ, నాగమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

*వేములపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మారెడ్డి గూడెం లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సంక్షేమ బోర్డు కార్డులను కార్మికులకు పంపిణీ చేసారు, ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూనిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగిందిఅన్నారు. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు . ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి అన్నారు ,బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలనీ .సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిరక్ష్యాన్ని, అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరల దృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు ,50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. . ఈ నెల 21 ,22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో మహాసభ జరుగుతుందనీ 21 వ తేదీ ఉదయం 10 గంటలకు ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని ఈ మహాసభకు భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు జిల్లా యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కత్తుల బిక్షం శ్రీరామ్ రెడ్డి, రహీం, రామానుజ రెడ్డి, ఈ శ్రీను, ఎల్ ప్రసాద్ రెడ్డి, జె నాగరాజు, కళమ్మా, హేమలత, సైధమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాల్లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*





ఇటీవల శనివారం వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలలో కళాశాల విద్యార్థులు కె.అభిరామ్(టిఎల్22177351)3861 ర్యాంక్, టి.రంగా(టిఎల్22159725)3967 ర్యాంక్‌లు సాధించగా మరో 5గురు 10వేల లోపు ర్యాంకులు సాధించగా మరో 15 మంది అడ్వాన్స్‌కి అర్హత సాధించినట్లుకళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు పిఎల్ఎన్‌రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డిలు తెలిపారు.

## అసమానతలు లేని సమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం

### ఎంసిపిఐయు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*




బడుగు, బలహీనవర్గాల రాజ్యస్థాపనలో భాగంగా అసమానతలు లేని సమాజస్థాపనే ఏర్రజెండా లక్ష్యమని ఎంసిపిఐయురాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. శనివారం పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేసి అమరుడైన మహమ్మద్ గౌస్ వర్ధంతి సభ పార్టీ నాయకులు పోతుగంటి కాశీ అధ్యక్షతన స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మతో కలిసి మాట్లాడుతూ దళితులపై, మహిళలపై జరుగుతున్న దాడులు వారి అణచితవేతకు గురవుతున్నారని ఖండించారు. స్వామినాథ్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించేందుకు అవసరమైన చట్టాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భరత్, మోహన్‌నాయక్, అశీర్వాదం, గురువయ్య, జ్యోతి, కమలమ్మ, రవీందర్, సందీప్, స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహా భరితంగా సాగిన రన్ ఫర్ జీసస్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

క్రీస్తు సందేశాన్ని లోకానికి చాటిచెప్పేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్‌ఫర్ జీసస్ ఉత్సవ భరితంగా సాగిన్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరికాంతయ్య, చిలుక విద్యాసాగర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ రోడ్డులోని పై వంతెన నుండి రాజీవ్‌చౌక్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లుఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కేఎస్ విక్టర్, సల్మాన్, రోశయ్య, హెన్రీ, చార్లీ, సుకుమార్, ఫాస్టర్స్, మత విశ్వాసకులు తదితరులు పాల్గొన్నారు.







## పౌష్టికాహారంతోనే సంపూర్ణ అరోగ్యం

### -అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సిడిపిఓ మమతఅదేశాల మేరకు చిల్లాపురం సెక్టార్ మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో పోషణ్ అభియాన్ (పోషణపక్షోత్సవాలు) శనివారం నిర్వహించారు. ఆ సందర్భంగా అమె మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వల్లనే అరోగ్యంగా ఉండవచ్చునని, చిరుధాన్యాలవినియోగంతో మానవాళి అరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జంగా మల్లేశ్వరి, బంధనకంటి ఝాన్సీ, ఏఎన్ఎంలు పద్మ, జ్యోతి, సూపర్‌వైజర్ రజినీకాంత్, అశావర్కర్ దైద శంకుతల, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలుతదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషక విలువలతో కూడిన అహారం తీసుకోవాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత



*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

పోషక విలువలతో కూడిన అహారాన్ని గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తప్పని సరిగాతీసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అన్నారు. శనివారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్‌పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలో హౌసింగ్‌బోర్డు-1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మొహమ్మద్ నజీమాబేగం అధ్వర్యంలో పోషణ్ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీలు రక్తహీనత బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన అకుకూరలు, పాలు, గుడ్డు, మొలకలు, మునగాకు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, బెల్లం తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, చాపలు, బెడ్‌షీట్, కుక్కర్, అన్నం గిన్నెలు, ఎగ్‌బౌల్స్, వాటర్‌బాటిళ్లు తదితర వస్తువులను టీచర్ నాగమణి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగమణి, జూనియర్ అసిస్టెంట్ రాములు, బిసి కవిత తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం టిడిపి జెండా పట్టాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సామాజిక న్యాయం కోసం బడుగు, బలహీన వర్గాలు, యువజనులు తెలుగుదేశం పార్టీ జెండా పట్టాలని తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ లో తెలుగుదేశం పార్టీ ఇన్సూ రెన్స్, సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ,బీసీ, మైనారిటీలను ఉమ్మడి రాష్ట్రంలో చట్టసభలకు పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని అన్నారు. నాడు ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల దేవుడుగా కీర్తించబడగా నేటి పాలకులు ఆ పథ కాన్ని కొనసాగిస్తూ సన్న బియ్యం ఇచ్చే పరిస్థితికి ప్రేరణ అన్నారు.తెలుగుదేశం పార్టీ ఏ పథకం ప్రవేశపెట్టిన దీర్ఘకాలి కంగా పేద, బడుగు మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర



కార్యదర్శి చల్లా వంశీ, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరావు నాయక్, టి ఎన్ టి యు సి నాయకు లు గుండెబోయిన వెంకన్న యాదవ్, సాముల సైదిరెడ్డి, గూడెపు బక్కయ్య, కొమర బోయిన శ్రీకాంత్, పివాల్ వినోద్,ఎస్.కె చాంద్, చాంద్ బి కోటమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు




# ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల పథకాల పంట



నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త

జాతియ స్థాయిలో నిర్వహించిన. ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాంకులు సాధించి పథకాల పంట పండించారని పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ శనివారం తెలిపారు ప్రాథమిక పాఠశాల నాలుగవ తరగతికి చెందిన విద్యార్థిని సిహెచ్ భవిత మొదటి బహుమతి ట్యాబు గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ రెండవ బహుమతి 9వ తరగతి విద్యార్థి ఏ జాన్ పాల్ స్మార్ట్ వాచ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ మూడవ బహుమతి ఆరో తరగతికి చెందిన యం లాస్య వైర్లెస్ హెడ్సెట్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ నాలుగవ బహుమతి ఏడవ తరగతికి చెందిన వై సంతోష్ కుమార్, షోల్డర్ బ్యాగ్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ 5వ తరగతికి చెందిన షేక్ అయాన్ లంచ్ బాక్స్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్స్ ఐదవ బహుమతి 8వ తరగతికి చెందిన బి గ్రీష్మ లంచ్ బాక్స్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ సాధించగా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు , మెడల్ మెరిట్ సర్టిఫికెట్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 33 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 45 మంది మొత్తం 78 మంది బహుమతులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజియం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్ నాగేశ్వరరావుఉన్నత పాఠశాలడీన్ విజయకృష్ ఒలంపియాడ్ ఇంచార్జ్ నరేష్ చారి ప్రైమరీ ఒలంపియాడ్ ఇంచార్జ్ కే నళిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మేళ్లచెరువులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మేళ్లచెరువు ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మేళ్లచెరువులో శనివారం అగ్రి సంపత్తి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి వెంకటరెడ్డి, రాజు, శెట్టి రామచంద్రరావు, సాయి రెడ్డి, గూడెం వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గిరిజాల రామకృష్ణారెడ్డి, జక్కుల సంబయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దీర్శించర్ల సబ్ స్టేషన్ 33/11 కె.వి లైన్ పరిధిలోగల చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఈ పరిధిలోని నేరేడుచర్ల పట్టణము గ్రామాలలో ఈనెల 20న ఆదివారం ఉదయం 7 .00గంటల నుండి 11 .00గంటల వరకువిద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఇన్ చార్జి ట్రాన్స్ కో ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు

## మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలి



నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త


ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా నిర్వహించేమేడే ఉత్సవాలను విజయవంతం చేయాలనీ ఐఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య కోరారు. శనివారం నేరేడుచర్ల లో అడ్డ కూలిల సెంటర్ లో ఐ ఎన్ టి యు సి అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నన్నేపంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించే రోజుని అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో నిర్వహించే మేడే లో ఐఎన్ టియుసి అనుబంధ యూనియన్లు అన్ని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఇంజమూరి మల్లయ్య కోశాధికారి సందీప్ ప్రధాన కార్యదర్శి కుర్రి వెంకన్న అమరారాపు శ్రీరాములు మహేష్ వెంకటేష్ వేణు జ్ఞానేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించాలి

నేరేడుచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాజీవ్ యువ వికాసం కోసం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్న జిరాక్స్ ఫేపర్లను ఈనెల 21లోపు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు ఈనెల 14 వరకు ఆన్ లైన్ లో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న సంబంధిత పత్రాలను 21 సాయంత్రం వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.+

## భక్తిశ్రద్ధలతో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణములు



మేళ్లచెరువు ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మేళ్లచెరువులోని శ్రీ గోదా భూనీళ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ప్రియా నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం శ్రీ విష్ణు సహస్రనామాల పారాయణములు, మంగళ హారతులు, పంచామృతాభిషేకాలు పల్లకి సేవలు, విశేష అర్చనలు పూజలు నిర్వహించారు, ఈ పూజా కార్యక్ర మాలలో సుదర్శనం ప్రసాదచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, స్వర్ణ యాది వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమార్ ఆచార్యులు, బట్టర్ శేషు లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## వాడవాడలా మేడే ఉత్సవాలు నిర్వహించాలి



నేరేడుచర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగానిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దీన్నే గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారనిఅన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు, దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి, యూనియన్లను ఏర్పరచకుండా హక్కులను కాల రాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్వాల శ్రీధర్, మామిడి నాగ సైదులు, కట్ట మధుబాబు, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, బొప్పన సులోచన రాణి, బుడిగ ధనుంజయ, ఎస్ శ్రీనివాస్, ఆరె వెంకటయ్య పాల్గొన్నారు.

## ఐక్య మహాసభకు తరలి వెళ్లినమాస్ లైన్ నేతలు

నేరేడుచర్ల, ఏప్రిల్ 19 : ప్రభాతవార్త



ఆదివాసులపైన జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లనకు నిరసనగా నల్లగొండ నిర్వహిచే ఐక్య మహాసభకు నేరేడుచర్ల నుంచి సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు శనివారం తరలివెళ్లారు. కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకుడు వాస పల్లయ్య, టీయుసీపీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పివైఎస్ జిల్లా నాయకులు ఉప్పపల్లి సైదులు, రైతు కులీ సంఘం నాయకులు ఉప్పల్లి సైదులు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, ఆటో యూనియన్ నాయులు బైరం ఆనంద కుమార్, తాళ్లూరి రంగయ్య, రజాక్, కోటయ్య, అహ్మద్, అలీ తదితరులు ఉన్నారు

## నేటి గురుకుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నేరేడుచర్ల, ఏప్రిల్ 19:




మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిగిన ఖాళీ సీట్లకు ఈనెల 20న నిర్వహించే పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షా కేంద్రం సీఎస్ శ్రీనివాస్, డీఓ అనుకరణలు శనివారం తెలిపారు. గుడుగుంట్ల పాలెం గురుకుల పాఠశాల ప్రవేశాలకు మండలంలోని చిల్లేపల్లిలో ఏర్పాటు చేసే పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగామాట్లాడుతూ ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 240 విద్యార్థులు పరీక్ష హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

*టకొండూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి రోడ్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మహాలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరచాలని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తామని తెలిపారు మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వ యంతో సమయానికి సభాస్థలికి చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామ్ చంద్రారెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి ,మాజీ జెడ్పీటిసి పల్లా వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ , ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ ,బీస కృష్ణంరాజు, బీఆర్ఎస్ నాయకులు నాయిని రామచంద్రారెడ్డి, దూదిపాల రవీందర్ రెడ్డి, పైళ్ల సత్యనారా యణరెడ్డి,జీవిలికపల్లి వెంకటేష్ ,అనంతుల జంగారెడ్డి,గంధమల్ల మధు, బొట్ల ప్రశాంత్ మాజీ ఎంపీటీసీలు ,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## హైకోర్టు జడ్జి సన్మానం

*.ఆలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో గల కళాశికం శ్యామ్ గృహంలో హైకోర్టు జడ్జి కళాసికం సృజనని ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య అధ్యర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు మొరిగాడి వెంకటేశ్వర్లు, కోశాధికారి బొమ్మల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కళాసికం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎస్ విజయకుమార్, బీదని భాస్కర్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాదాసు జోసెఫ్, సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు శ్రీనివాస్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, క్లబ్బు సభ్యులు యాట సందీప్, రోజా పాల్గొన్నారు.

## జాతీయ విపత్తు ద్వారా రూ. 10 లక్షలు అందజేయాలి

*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



పిడుగుపాటుకు 50కి పైగా గొర్రెలు, మేకలు మృతి చెందిన బాధిత రైతు బండి మల్లయ్య కుటుంబానికి వెంటనే జాతీయ విపత్తు ద్వారా 10 లక్షల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి రాజాపేట మండలం రేణిగుంట గ్రామం చెందిన రైతు బండి మల్లయ్య కు సంబంధించిన 50 కి పైగా గొర్రెలు, మేకలు పిడుగుపాటుకు మృతి చెందడంతో వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లిన ఊరుకూరు అశోక్ గౌడ్ పరిస్థితిని చూసి దిగ్భ్రాంతి చెందారు. రైతు బండి మల్లయ్య ను పరామర్శించి ఓదార్చారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జాతీయ విపత్తు ద్వారా 10 లక్షల రూపాయలు కుటుంబానికి అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, రేణిగుంట తాజా మాజీ ఉపసర్పంచి బూరుగు రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## మల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి:

*రాజపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

ప్తిడుగుపాటుతో 51 గొర్రెలు, మేకలు మృతి చెంది తీవ్ర విషాదంలో ఉన్న రేణికుంట గ్రామానికి చెందిన బండి మల్లయ్య కుటుంబాన్ని శనివారం



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలను ప్రకృతి వైపరీత్యాల కింద పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వపరంగా తగిన సహకారం అందే వరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు..

## వయోవృద్ధుల పోస్టర్, కరపత్రం ఆవిష్కర



*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

రాజాపేట మండల టాస్క ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్. హెచ్. ఓ. ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 నియమావలి, 2011 ముఖ్యంశముల సంబందించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్లర్ రాపోలు రామచంద్ర రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్, కార్యదర్శి బిర్రు సుధర్షన్, ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్ కార్యవర్గ సభ్యులు సందిల దామోదర్, అంకతి సుదర్శన్, నర్స య్య, వెంకటేశం, చిన్నం చంద్రశేఖర్, వీర స్వామి, రాములు, రేణికుంట గ్రామ బాద్యులు బూరుగు మహేందర్ రెడ్డి, నె మిల బాద్యులు ధర్మ గోవ ర్ధన్ రెడ్డి, ఎక్కలదేవి లక్ష ్మయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోషన పక్ష ఉత్సవాలు

*రాజపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



రాజపేట మండలం ముల్లగూడెం గ్రామంలో శనివారం అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ లక్ష ్యం లో భాగంగా తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడి ఆధ్వర్యంలో పంపిణీ పోషక పదార్థాలను వివరించారు. ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.



## ఆదుకు్న ఐలయ్యకు కు కృతజ్ఞతలు

*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

పిడుగుపాటుకు నష్టపోయిన గొర్రె కాపరులను వెంటనే పరామర్శించి మనోధైర్యాన్ని అందించి ఆదుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఎల్లయ్య ప్రోత్సా హం మరువలేనిదని రాష్ట్ర గొర్రె కాపరుల సంక్షేమసంఘంఉపాధ్యక్షులు గుండెబో యిన అయోధ్య అన్నారు.శనివారం ఐలయ్యతో కలిసి విలేకరులతో మాట్లా డారు. రేణిగుంట గ్రామంలో రైతు బండి కు సంబంధించిన 51 గొర్రెలు మేకలు పిడుగుపాటుకు మృతి చెందడంతో అధికారులను అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి చేరుకున్నాం. ఎల్లయ్య కుటుంబానికి మనోధైర్యం అందించడం గొప్ప విషయమని అన్నారు. బీర్ల ఫౌండేషన్ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి జిల్లా అధికారులతో మాట్లాడి విపత్తు ద్వారా వెంటనే ఆదుకోవాలని, ప్రత్యేక నిధులను కుటుంబానికి అందజే యాలి కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు. చల్లూరు గ్రామంలో రైతుకు సంబంధించిన రెండు పశువులు పిడుగుపాటుకు మృతి చెందడంతో నర్స య్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం బీర్ల ఎల్లయ్య చేయడంతో రైతుల్లో మానసిక ధైర్యం నెలకొందన్నారు. ఈ

## యాదగిరి గుట్ట వార్త



## అగ్ని ప్రమాదాలపై అవగాహన



*ఆలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

అగ్నిమాపక వారోత్స వాలను పురస్కరించుకుని శనివారం ఆలేరు మున్సి పల్ కేంద్రం లో ఏకశిలా హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు అగ్నిప్రమాదాల పట్ల అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించరు.ఈ సందర్బంగా అగ్నిప్రమాదాలు జరిగిన వెంటనే 101కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు అగ్నిమాపక ఇంచార్జ డాక్టర్ బాబు,ఎం. నరేష్,ఎస్. సిద్దేశ్వర్,ఎన్. కరుణాకర్,టీ. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలి



*తుర్కపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

రైతులు ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను మోసపోవద్దని అన్నారు. కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్షీ ్మబాయి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాములు, నాయకులు రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణ ,ఏటీఎం యాదగిరి, ఏఈఓ తిరుమలరావు, సిసి పరశురాములు, సెంటర్ ఇన్చార్జి రత్న, గ్రామ రైతులు, గ్రామ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు పోశారు మట్టి మరిచారు..

*.ఆలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



గ్రామాలకు మెరుగైన సౌకర్యం కల్పించాలనే లక్ష ్యంతో ప్రభుత్వాలు కోట్లు వేచించి రహదారులు నిర్మిస్తారు. కానీ గుత్తేదారుల నిరక్ష ్యం, నిర్వహణ లోపం అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ రోడ్లపై ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కానీ ఇటీవల గొలనుకొండ నుండి ఆలేరు వరకు 13 కోట్ల 50 లక్షల రూపాయలు ఆర్ అండ్ బి నిధులతో బీటీ రోడ్డు ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభోత్స వం చేశారు. కానీ నేటి వరకు రోడ్ సైడ్ బర్మలకు మొరం మట్టి పోయేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా మట్టి పోయకపోవడంతో రోడ్డు తక్కువ కాలంలోనే పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని ఈ విషయంపై అధికారులు స్పందించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# రైతుకు అండగా ఉండేందుకు చట్టం తీసుకువచ్చాం

తిరుమలగిరి ఏప్రిల్ 19 ప్రభాతవార్త.



రైతులకు ఎలాంటివివాదాలు లేకుండా సమస్యను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని దీంతో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకుంటారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షతన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం పై అవగాహన నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టంవిది విధానాలు వివరించారు. రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యేలా జిల్లా అదనపు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని, భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతు భూముల సమస్యలకు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరణి పోర్టల్ లో ఏ ఒక్క నిర్దిష్టమైన సమస్య పరిష్కరించలేదన్నారు. మధ్య దళారులు రైతులను దోపిడీ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని. మహిళలకు ఫ్రీ బస్సు. 500 కు గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వాటితోపాటు నేడు రాష్ట్రంలోనే సన్నబియ్యం పంపిణీ భారత దేశంలోనే తొలి రాష్ట్రమని ఆయన అన్నారు దాంట్లో భాగంగానే నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్. పిఎసిఎస్ ఛైర్మన్ పాలపు చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ ఏవో నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ యాదగిరి డిప్యూటీ తాసిల్దార్ జానీ మమ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నిరక్ష్యంపై రాస్తారోకో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గత నెల రోజుల నుండి ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఈ రోజు సూర్యాపేట మండలం లోని ఇమామ్ పేట హెచ్ పి సి ఎల్ వద్ద గల ఐకెపి కేంద్రాల రైతులతో కలిసి సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట నేరెడుచర్ల రహదారి పై గంటన్నర పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుండి ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కోసం రైతులు ధాన్యం రాశులు పోసి ఎదురు చూస్తున్న అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ధాన్యం కాంటాలు వేయడంలో ఎగుమతి కొరకు లారీల కేటాయింపు సరిగా లేదని అన్నారు.20 రోజుల క్రితం రెండు లారీలు ఎగుమతి చేసి మిల్లర్ల వద్దకు పంపితే నేటికి దిగుమతి కాలేదని, పైగా వేరే లారీలను కూడా మిగిలిన ధాన్యం ఎగుమతికి పంపలేదని అన్నారు. ఒక మండలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దూరపు ప్రాంతాల బిల్లులకు కేటాయించడంతో దిగుమతి విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఖరీదు చేసే నాటికి వడగళ్ల వాన పడుతుండడంతో రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు .ఒకపక్క అధికారులు ధాన్యం కొనుగోలు చేయకుండా ఉండటం మరోపక్క రకాల వర్షాలు వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పంట పండించేందుకు బోరు బావుల వద్ద రాత్రి వేళ కాపలా కాయడం మరల పంట అమ్ముకోవడం కోసం కూడా ఐకెపి కేంద్రాల వద్ద కాపలా కాయలసిన పరిస్థితి ఉందన్నారు. జిల్లా కలెక్టర్



జోక్యం చేసుకొని ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలకు ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తేమ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల్లో సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోళ్ల సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోనీ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై అధికారులు, తహసిల్దార్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి నాయకులు గుండాల పుల్లయ్య రైతులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో మహిళల నిరసన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వేసవి కాలం తీవ్ర మంచినీటి ఎద్దడితో విలవిలలాడుతున్నామని రెండు మూడు రోజులకు ఒకసారి అరగంట పాటు నల్లా వస్తే ఆ నీళ్లు ఏ మూలకు సరిపోవడం లేదని నల్లకు మోటార్లు పెట్టామని తమ మోటార్లు తీసుకువచ్చి పై ట్యాంకులకు నీళ్లు ఎక్కించుకునే అవకాశం లేకుండా చేశారని 43వ వార్డుకు చెందిన మహిళలు మా మోటార్ లైనా ఇవ్వండి లేదా మంచినీరైన అందించండి అంటూ అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేసి మాట్లాడారు. వేసవి కారణంగా మంచినీళ్లు సరిగా రావడం లేదని దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంపులో మోటర్ పెట్టి పైన ట్యాంకులకు నీళ్లు ఎక్కించుకుంటే అవి నల్లాకు పెట్టామంటూ తమ మోటార్లు మున్సిపల్ అధికారులు అక్రమంగా తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చే అరగంట పాటు నల్ల నీటిని పైకి ఎక్కించుకునేందుకు మోటార్లు లేవన్నారు. నల్లాకు తాము ఎలాంటి మోటార్లు పెట్టలేదని మున్సిపల్ అధికారులు మేము నల్లాకు మోటర్ పెట్టామని అక్రమంగా మా మోటర్లు గుంజుకొచ్చారని అన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులను అడిగితే కలెక్టర్ ఆదేశాలని దాటవేస్తున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి తమకు మంచినీళ్లయిన అందించాలి లేదా తమ మోటార్లైన ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రమణ, సూరపల్లి భాగ్య, స్వాతి, సొడం సక్కుబాయి, రాధా రుక్మిణి, నీరజ, ఇందిర, భాగ్యమ్మ, సత్తెమ్మ, సోమయ్య తదితరులు ఉన్నారు.



## సూర్యాపేట



## వార్త

# వ్యాపారులకు జరిమానా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో విజయవాడ రోడ్డు కు మున్సిపాల్టీ ఏర్పాటు చేసిన మొక్కల కుండీల వొద్ద సమీపంలోని కొబ్బరి బోండా షాప్ వారు చెత్త పోసినందుకు మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశంల మేరకు బొండాల షాప్ యజమాని వి. వెంకన్న అనే అతనికి రూ 1000/ పెనాల్టీ వేసినట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని రామలింగేశ్వర టాకీస్ రోడ్డు లో గల కింగ్ ప్యాలెస్ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా రెస్టారెంట్ లో నిల్వ వున్న చికెన్ పదార్థములను ఫ్రిజ్ లో ఉంచినందున అట్టి వాటిని గుర్తించి రూ 4000/ పెనాల్టీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారస్తులు,గృహయజమానులు ఎవరు కూడా రోడ్ల మీద ,మురికి కాలువలలో చెత్త వేయవొద్దు అని మున్సిపల్ ట్రాక్టర్ లకు,ఆటోలకు అందివ్వాలి అన్నారు. పట్టణంలోని రెస్టారెంట్స్,హోటల్స్,టిఫిన్ బండ్ల వారు, బేకరీ,స్వీట్ షాప్స్ వారు ప్రజలకు నాణ్యమయిన ఆహారం అందివ్వాలి అన్నారు.కిచెన్ లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని లేని యెడల అధిక మొత్తంలో పెనాల్టీలు వేసి సంబంధిత వ్యాపార సంస్థలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.వేడి పదార్థములను ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలో పోసి ఇవ్వరాదన్నారు. ప్రజలు ఇండ్ల నుండి టిఫిన్ తీసుకొని పోవడానికి వొచ్చే టప్పుడు స్టీల్ బాక్స్ లు తెచ్చుకోవాలి అన్నారు.టీ ని గాజు గ్లాసు లేదా స్టీల్ గ్లాస్ లలో పోసి ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఇంఛార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ హెల్త్ అస్సిటెంట్ మస్కాపురం సురేష్, జవాన్లు కొండేటి వెంకన్న, పరుశురాములు, పోతుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాలపై అవగాహన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు శనివారం పిల్లలు మహిళల రక్షణ చట్టాలు,భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పోలీస్ షీ టీం పోలీస్ భరోసా టీం సిబ్బంది మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిల నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న ధైర్యంగా పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. బాలలు విద్యార్థులు మహిళల రక్షణలో చట్టాలు చాలా బలోపేతంగా ఉన్నాయని అన్నారు. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫిర్యాదు చేస్తేనే వేధింపులను అరికట్టవచ్చని గుర్తు చేశారు. ఫిర్యాదు చేసే వారి వివరాలను అవసరాన్ని బట్టి గొప్పంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, సాలయ్య, భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిసి ముద్ద అయ్యాయి. శనివారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మార్కెట్ యార్డులోని ధాన్యం రాసులను సందర్శించి పరిశీలించారు. తడిసిన ధాన్యంను కొనుగోలు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు జరిగేలా ప్రయత్నిస్తామన్నారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా ధాన్యం రాసులపై తార్పాల్స్ కప్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, మార్కెట్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల సాయాలు, వీరమల్ల సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్

మోత్కూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త



ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు చేయుటకు ఈనెల 30 వరకు అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. శనివారం మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ప్రతి దరఖాస్తుదారునికి 25!! తగ్గింపుతో ఈ నెల 30 చివరి తేదీ వరకు వినియోగదారులు పన్ను చెల్లించ వచ్చునని ఇట్టి సమాచారాన్ని వార్డు ఆఫీసర్లను వినియోదారులకు సమాచారం అందజేయాలని కోరారు. ఎల్ఆర్ఎస్ కట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను దరఖాస్తు దారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థుల సౌకర్యార్థం దాతలు విరాళాల రూపంలో స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఎంఈఓ రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని లోక్య తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాలు అంశాలకు సంబంధించిన చిత్రపటాలు వేసేందుకు తా జా మాజీ సర్పంచ్ ధనావత్ హనుమంతు నాయక్ రూ 5,000 ల నగదును అందించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందిన ప లువు రు విద్యార్థులకు షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ నాయక్, గ్రామస్తులు హనుమంతు నాయక్, బావ్ సింగ్, వడిత్య రాజు, కాంతారావు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సందీప్, సైదులు తదితరులున్నారు.



## మానవ సేవే మాధవ సేవా

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



మానవ సేవే మాదవ సేవా అని చౌటుప్పల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ గోశిక కరుణాకర్-సుమతీల పెండ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్‌లో దినసరి కూలీలకు అల్పాహారంను క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలను నిర్వహించిన అనతంరం ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ పేదరికంలో మగ్గుతున్న దినసరి కూలీలకు ఒకపూట అల్పాహారం అందించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తిరందాసు జగన్నాధం, కోశాధికారి ఎండి.అతహార్‌పాషా, సభ్యులు కటకం ప్రశాంత్, వేముల నరసింహా, సిలివేరు మంగయ్య, దాచెపల్లి శ్రీనివాస్‌గుప్తా, కాసుల వెంకటేశంగౌడ్, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, సూరోజు సత్యనారాయణ, చక్రి తదితరులున్నారు.

## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

### సింగిల్‌విండో చైర్మన్ చింతల

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడిస్తే వెంటనే ఆరబెట్టుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. డి.నాగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు పడే సూచనను అనుసరించి కుప్పలపై తార్పాల్స్ కప్పుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.రమేష్, ఇంచార్జీ అనిల్, పలువురు రైతులు తదితరులున్నారు.

## కుట్టు శిక్షణా సర్టిఫికెట్ల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కుట్టు మిషన్ శిక్షణా శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో అభయ ఫౌండేషన్, ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు శనివారం సర్టిఫికేట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధయనక్షులు సుంకు బాలచందర్, నాయకులు మందుగుల బాలకృష్ణ, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, రత్తిపల్లి యాదయ్య, చిలువేరు పాల అంజయ్య, గునిగంటి రాజు, దూసరి వెంకటేశం, బద్దుల యాదగిరి, కొండ శ్రీకాంత్, సింగం కృష్ణ, ఉప్పల నాగరాజు, కొడం నవీన్, శికిలమెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్, ఈసం శివ, అభయ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాటుపడాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



చిన్నారు బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు అన్నారు. స్థానిక చందన స్కూల్‌లో శనివారం ప్రిన్సిపల్ అవ్వారి రామేశ్వరీ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యుకెజి పూర్తి చేసిన విద్యార్థులకు శ్రీరాములు చేతుల మీదుగా 45 మందికి కాన్వకేషన్ ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ చైర్మన్, పాలకవర్గం

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా మరో వెయ్యి తార్పాల్‌ను ఇప్పించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యంను సైతం కొనుగోలు చేసేలా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ ఎండి.గౌస్‌ఖాన్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కర్నాటి మోహన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో రాజీవ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.40 వేల ఆర్థిక సహాయంను ట్రస్టు సభ్యులు ఎం.ఎ.ఖయ్యూం, నల్ల నర్సింహాలు శనివారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ అధ్యక్షులు గోశిక నర్సింహా, కాంగ్రెస్ నాయకులు గోశిక వినయ్‌కుమార్, గోశిక రవి, గుర్రం పాండురంగం, కడేవరు వెంకటేశం, గోశిక ప్రభాకర్, కర్నాటి శ్రీశైలం, గోశిక నర్సింహా, కుటుంబ సభ్యులు కర్నాటి నర్సమ్మ, కర్నాటి విష్ణు, గోశిక అంజయ్య, స్వామి తదితరులున్నారు.

# పశ్చిమబెంగాల్ లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి

భువనగిరి, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందువుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు .ఈ సదర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో మతహింసవాదులు, హిందూ వ్యతిరేకులు అక్కడున్నటువంటి హిందువులపైన దాడులు చేస్తూ వారి యొక్క ఆస్తుల ధ్వంసం చేస్తూ అరాచకాలను సృష్టిస్తున్న పశ్చిమ బెంగాల్ హిందువులకు మద్దతుగా యావత్తు భారతదేశం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు బెంగాల్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని రాష్ట్రపతి పాలన విధించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఏక్కడికక్కడ హిందువులందరూ ఏకమై సంఘటిత శక్తిగా ఉండాలని పిలుపునిచ్చారు.స్వార్థపరులైన ఓటు బ్యాంకు కోసం కుహనా రాజకీయ నాయకులారా. బెంగాల్లో జరుగుతున్న మారణకాండపై ముక్తకంఠంతో ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ స్వార్థ రాజకీయ నాయకులను



బొందపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని, ధర్మ రక్షణ ,దేశ రక్షణలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ముందుండి హిందూ వ్యతిరేకులను తరిమికొడతామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్, సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేర్ వేణు ,విశ్వహిందూ పరిషత్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, సత్సంగ్ ప్రముఖ్ వల్లభోజు సతీష్, జూలకంటి రమణ ,మండల కార్యదర్శి రెడ్డి పోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# పునర్ వైభవం తీసుకురావాల్సిన భాధ్యత ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్తపై ఉంది



రామన్నపేట,(ప్రభాతవార్త

సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన పార్టీ అని, ఆ పార్టీని పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజలకోసం, ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు , ఎందరో త్యాగాలు చేసారని, స్వాతంత్ర్యోద్యమ పోరాటం మొదలుకొని, రైతాంగ సాయుధ పోరాటంలో గెరిల్లా పోరాటం చేసి నిజాంను తరిమికొట్టే క్రమంలో 4000 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజల సమస్యల సాధన కోసం ఎల్లప్పుడు ముందుండే పార్టీ సిపిఐ మాత్రమే నని వారు అన్నారు. .కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఎందుకుండాలో సిపిఐ యం.ఎల్.ఏ కూనంనేని సాంబశివరావు నిరూపిస్తున్నారని, కర్షక, కార్మిక, జర్నలిస్టుల సమస్యలు, ఆటో కార్మికుల, లారీ కార్మికుల సమస్యల గురించి, అవుట్ సోర్సింగ్ లో పని వారి జీతాల పెంపు గురించి, తనొక వారధిగా ఉంటు, ఇటు ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటు వారి సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తుతూ వారి పరిష్కారం కొరకు ప్రభుత్వంతో చర్చించి పరిష్కారమయ్యేలా చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి భగవంత, వీరమళ్ల ముత్తయ్య, శివరాత్రి సమ్మయ్య, కళ్లెం యాదగిరి, రచ్చ యాదగిరి, జగన్నాథం, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలకు బిజెపి వ్యతిరేకంగా పనిచేస్తుంది

మోత్కూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త



ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తూ, మతాలమధ్య చిచ్చుపెట్టి, దేశంలో అలజడులకు కారణం అవుతున్న బీజేపీ విధానాలను లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మోత్కూర్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున జరిగిన సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.....దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే, సంస్కరణల ముసుగులో లౌకికవాదం సమానత్వంపై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అన్ని మత సంస్థలకు సమానత్వం, సమన్యాయాన్ని నిర్ధారించటం ద్వారానే భారతదేశ లౌకిక విలువలను నిలబెట్ట గలదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ ఆత్యాత్మిక వ్యవహారాలను తాము సొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా ఇచ్చిందని, బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణతో ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడమే కాక, ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, అన్నారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాదుల పరిరక్షణకు, దేశ ప్రజలు కేంద్ర బీజేపీ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, సైదులు, విజయేందర్ రెడ్డి, తదితరు పాల్గొన్నారు.

# రన్నింగ్ లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన జీవన్ కుమార్

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19 (ప్రభాతవార్త:



మండలంలోని తుక్కపురం గ్రామానికి చెందిన నెమ్మని శ్రీశైలం లత కుమారుడైన నెమ్మని జీవన్ కుమార్ హైదరాబాద్ మేడిపల్లి లోని శ్రీ చైతన్య స్కూల్ లో 7వ తరగతి చదువుతున్నాడు. శనివారం యూసుఫ్ గూడ లోని క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న నెమ్మని జీవన్ కుమార్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించడంతోపాటు జోనల్ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. ప్రతిభ కనబరిచిన జీవన్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ రావు తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# తడిసిన ధాన్యంపై ఉప్పునీళ్లు స్ప్రే చేయండి

## రైతులకు సూచించిన ఏవో వాణి

కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)

: అకాల వర్షానికి తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండాలంటే ధాన్యంపై లీటర్ నీటికి 50గ్రాముల ఉప్పు కలిపి స్ప్రే చేయాలని మండల వ్యవసాయాధికారిణి వాణి రైతులకు సూచించారు

# అనుమతులు లేని వెంచర్ పై చర్యలు తీసుకోండి

మోత్కూర్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 457 లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్ పై చర్యలు తీసుకోవాలని భూ యజమానులు శనివారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కువినతి పత్రం అందజేశారు. అనంతరం భూయజమానులు, పాత్రికేయులతో మాట్లాడుతూ గత సంవత్సరం మున్సిపల్ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్ పై ఫిర్యాదు చేయగా బ్లాక్ లిస్టులో పెట్టి పనులు నిలిపివేశారని వారు తెలిపారు. మరల వెంచర్ పనులు ఈ మధ్యకాలంలో చురుకుగా చేస్తూ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు నష్టం కలిగే విధంగా వర్షపు నీరు చేరి పంట నష్టం జరిగే విధంగా వెంచర్ని నిర్మిస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయ బోర్లు, బావులకు, తీవ్ర నష్టం ఏర్పడి ఆటంకాలు కలుగుతున్నాయని వారు తెలిపారు. వెంచర్ నిర్మాణాన్ని ఆపాలని రైతులు బయ్యని రాజు, పోచం సోమయ్య, ఎస్ డి జలాల్, నిలుగొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



వేసవిలో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాట్లు విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ తెలిపారు. మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలో తరచు విద్యుత్ సమస్య తలెత్తడంతో వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు నూతన 25 కే.వి.ఏ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకముందే ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు ఏ డి ఈ మచ్చందర్, ఏ ఈ మనోహర్, ఎఎల్ఎం రాజమహేష్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలయ్య, మోహన్ రెడ్డి, రాజేశ్వర్, కృష్ణ, పెంటయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు

**తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి**

**దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ ధాన్యం కొనుగోలు పై కలెక్టర్లు దృష్టి సారించాలి సన్న బియ్యం పంపిణీ విజయవంతం కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**







*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలోని కలక్టర్ వీడియో హాలు నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జడ్పీ సీఈఓ వివి అప్పారావు ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి నాగేశ్వరరావు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి సి ఓ పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఎం మార్కెటింగ్ శర్మ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాసులు, హరి కిషోర్, డిపిఓ యాదగిరి, సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలులో.ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగిందని, యాసంగి పంట కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోలు చేయాలని సూచించారు. వానా కాలం పంట కొనుగోలుపై కలెక్టర్లను, అదనపు కలెక్టర్లును, పౌర సరఫరాల అధికారులను, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పరికరాలు కొరత ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధిక ధర అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా విక్రయాలు చేసుకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు దొడ్డు రకం బియ్యం తినడం మానేశారని ఆపేసారని తెలిపారు. 84 శాతం జనాభాకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అయిందని, పేదలు, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో తీసుకుంటున్నారని దీని ద్వారా 84 శాతం జనాభాకు ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# అర్హులందరికీ రుణ సౌకర్యం కల్పించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెజస్ నందలాల్ పవర్ కోరారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోనీ బ్యాంకర్స్ ,సంబంధిత అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా జిల్లాలో 60,502 దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు ,డిటి డి ఓ శంకర్, డిఎండబ్ల్యూ ఓ జగదీశ్వర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆర్ దినేష్ కుమార్, ఐఒబి బ్యాంకు మేనేజర్ వి నాగబాబు, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవి ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం సురేష్ ,కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్ కళ్యాణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజేష్, బ్యాంక్ ఆఫ్ మలేషియా తిరుపతమ్మ, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించేలా కృషి చేస్తాం

**-అరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లాలోని అనతికాలంలో అత్యంత ప్రజాధరణ మిర్యాలగూడ పట్టణంలోంజిరెడ్డి రివర్ అసుపత్రిలో మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామనిఅసుపత్రి యాజమాని లోకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం అసుపత్రిలో ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుండె జబ్బులకు అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సేవలుఅందించడంతో పాటు ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన ఏకైక అసుపత్రి అన్నారు. మే నెల 1 నుండి అరోగ్యశ్రీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని, తాము అనేక క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలకు సౌకర్యవంతంగాఈ పథకంలో చేయనున్నట్లు తెలిపారు. అసుపత్రిలో అధునాతన సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో పాటునైపుణ్యం కలిగిన కార్డియాలజిస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. రోడ్డు తదితర ప్రమాదాలలోగాయపడిన వారికి అత్యవసర చికిత్సలు అందజేయడంలో తమకు అపారమైన నుభవం ఉందన్నారు. హైద్రాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ^ూపర్ స్పెషాలిటీసౌకర్యాలతో అదినాతనమైన వైద్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ^లిపారు. వైద్య రంగాన్నివ్యాపారంగా కాకుండా సేవా రంరంగా భావించి ఎల్లప్పుడూ సేవలందించేందుకు తమ అసుపత్రి ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎముకల వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ అనిల్, డాక్టర్ గురునాథ్‌రెడ్డి, డాక్టర్ శ్రీరామ్‌రాజా, డాక్టర్ ప్రశాంత్,అసుపత్రి హెచ్‌అర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములకి భద్రత భూభారతి చట్టం

**ఎమ్మెల్యేభూ భారతి చట్టన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

*నాగారం ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



భారతి చట్టం ద్వారా పేదల భూములకి భద్రత ఏర్పడిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో నాగారం మండలంలో 4037 సాధాబైనామ ధరఖాస్తులు పరిశీలించి క్రమబద్దికరిస్తామని గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎ వ్యవస్థ ఉండేధని ధరణి అమలు తర్వాత గ్రామాలలో అధికారులు లేరని ఇప్పుడు రెవిన్యూ వ్యవస్థ ని పటిష్ట పర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్య లు గ్రామ స్థాయి లో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో. రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని,ప్రజలు కోర్ట్ లు చుట్టూ తిరగకుండా అప్పీల్ వ్యవస్థ రూపొదించరని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెవిన్యూ అధికారులు ప్రజలకి సహకరిస్తు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో తహసీల్దార్ బ్రహ్మయ్య ఎం పి డి ఓ మారయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చామంతి, వైస్ ఛైర్మన్ వెంకన్న,పి ఎ సి ఎస్ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

*నూతనకల్.... ఏప్రిల్ 19 ప్రభాతవార్త..*

.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులను కలిగించవద్దని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు శనివారం మండల పరిధిలోని ఎర్రపహా డ్ దిర్శన పల్లి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ రైతు సోదరులందరూ తమ ధాన్యాన్ని తేమశాతం వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టాలని ధాన్యం కొనుగోలు నిర్వాహకులు కొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే ట్యాగ్ ఐ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని తెలియజేశారు అనంతరం ఎర్రబాడు గ్రామంలో ప్రభుత్వ చౌక దార దుకాణం తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు సన్న బియ్యం పంపిణీ ప్రతి ఒక్క కార్డుదారులకు అందేలా డీలర్లు సమయపాలన పాటించాలని తెలిపారు



# బాధిత రైతులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆర్థిక సాయం

*రాజపేట, ఏప్రిల్ 19 ప్రభాతవా*

పిడుగుపాటుకు రాజపేట మండలంలోని రెండు గ్రామాలలో రైతులకు సంబంధించిన గొర్రెలు మేకలు గేదలు మృతి చెందగా శనివారం బాధిత రైతు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 10వేల రూపాయల చొప్పున 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. రాజపేట మండలం రేణికుంట గ్రామంలో రైతు బండి మల్లయ్యకు చెందిన 51 మేకలు, గొర్రెలు మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల అయిలయ్య మరణించిన మేకలు గొర్రెల వద్ద రోదిస్తున్న మల్లయ్య కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ మానసింకంగా ధైర్యం



అందజేశారు. ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి ఫోన్ చేసి పాడిరైతు మల్లయ్యను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు. చల్లూరు గ్రామంలో పిడుగు పడటం తో ,నిరుపేద రైతు ఎర్ర ,(మంతపురి )నరసయ్య చూడి ఆవు, గేదె లు మృతి చెందగా రైతును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.



ప్రభుత్వం తరఫున సాయం అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ హనుమంత రావు కి ఫోన్ చేసి ,రైతు ఎర్ర (మంతపురి ) నరసయ్య ను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లకు ఘన సత్కారం



*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవా*

రాజపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా చక్కగా విధులు నిర్వహించిన పులిపాటి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ, అభినందన, సత్కార సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందా రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 27 ఏళ్ల గా ఉపాధ్యాయుని గా సేవలందించిన వెంకటేశ్వర్లు ని అభినందించారు. ఉపాధ్యాయుడి సేవలు సమాజ నిర్మాణంలో ఎంతో ముఖ్యమైన పాత్ర కలిగి ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలను రక్షి ంచుకోవడానికి ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతోని సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. వెంకటేశ్వర్లు సేవలు ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల జిల్లా మండల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, పూలమాలలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపకాలతో సత్కరించారు.

## ముందస్తు బడి బాట కార్యక్రమం ప్రారంభం



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందాపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమి క పాఠశాల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బడిబాట కార్య క్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా నిర్వహిం చిన ప్రచార కార్యక్రమం లో హుజూర్ నగర్ ఎంఈఓ సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందని తెలిపా రు. ఈ కార్యక్రమం లో సీఆర్ పి సైదు లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టే శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీర స్వామి, చంద్ర శేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొ న్నారు

## ఎక్కడి ధాన్యం అక్కడే ఆందోళన చెందుతున్న రైతన్నలు

### .. ధాన్యం రాసులతో తిరుమలగిరి ఐకేపి కేంద్రం ఇప్పటికీ సుమారు ఆరు వేల క్వింటాల్ల ధాన్యం మిల్లులకి తరలింపు..



*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 19:*

ప్రధాన మండల కేంద్రంలో మార్కెట్ యాడ్ లో ఏర్పాటు చేసిన మహిళా మండల సమాఖ్య ఐకేపి సెంటర్ లో ఎక్కువ మొత్తం లో ధాన్యం రాసులు దర్శనం ఇస్తున్నాయి మండల పరిధిలోని ప్రధాన సెంటర్ కావడం తో పరిసర ప్రాంతల నుండి రైతులు అధిక మొత్తం లో ధ్యానం తరలించారు మిల్లులల్లో దిగుమతి త్వరగా అవ్వక లారీలు రాకపోవడంతో. తేమ శాతం వచ్చిన ఎక్కడి ధాన్యం రాసులు అక్కడే దర్శనం ఇస్తున్నాయి వాతావరణం లో మార్పులు ముంచుకోస్తున్న అకాల వర్షాలు ఆరుకాలం పండించిన ధాన్యం ఆగం అయితదేమో అనే భయాందోళన చెందుతున్న రైతులు రెండు రోజులుగా లారీలు రాకపోవడంతో ఐకేపీ నిర్వాహకుల పై విరుచుకు పడుతున్న రైతులు కొంత మంది రైతుల ధాన్యం బస్తాలలో నింపి పెట్టి లారీల రాకకొరకు ఎదురు చూపులు. త్వరగా మా ధాన్యం తరలించాలి అని రైతులు చేస్తున్నారు. రైతన్నలు ఎవరు ఆందోళన చెందొద్దు మిల్లులో దిగుమతి ఆలస్యం అవ్వడం తో లారీల కొరత ఏర్పడుతుంది. ఇప్పటికి సుమారుగా ఆరువేల క్వింటాల్ల ధాన్యం తరలించాము ఇక నుండి ఆలస్యం జరగదు. వీలు అయినంత త్వరగా మిల్లుల కి తరలిస్తాం అన్నారు.

## పేదవారి చేతికి పట్టాలు ఇచ్చేవరకు విశ్రమించబోము: కలెక్టర్ ఇలా త్రిపాఠి..



*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 19:*

తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం) 2025 పై మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో భాగంగా శనివారం ఆయన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు. తిరుమలగిరి సాగర్ మండలంలో భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు ఉన్నాయని, ఇక్కడ అసైన్లు, ప్రభుత్వ భూములు, ఆరో ఎఫ్ఆర్ భూములు, ఇనాం భూములు,ఈ పి భూములు ఉన్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇక్కడ సమస్యలను పరిష్కరించి ఈ మండలాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని అమలు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. సుమారు 10 నెలలుగా ఇక్కడ భూ సమస్యల పరిష్కారానికి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు కృషి చేసి భూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారని ,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా సర్వే కొనసాగు తున్నప్పటికీ కొద్ది మొత్తంలో సమస్యలు ఉన్నాయని, వాటికి త్వరలోనే పరిష్కారం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అనేక సమస్యలు ఉన్న దృష్ట్యా రైతులకు పట్టాలు ఇవ్వలేదని, భూ భారతి వచ్చినందున త్వరలోనే అర్హులైన వారందరికీ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు .

## భూ భారతి చారిత్రాత్మ క మైన చట్టం

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం చారిత్రాత్మకమైన దని నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లి రైతు వేదికలో భూ భారతి పై నిర్వహించిన భూమి హక్కుల చట్టం 2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. ఎంతో మంది మేధావులు సంవత్సర కాలం పాటు ఆలోచించి, చర్చించి భూ భారతి చట్టం తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద భూ భారతిని అమలు చేయడం జరిగిందని అందులో మొట్టమొదటి మండలం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి (సాగర్) మండలమని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, భూ భారతి చట్టంతో పాటు, కులగణన, సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటి సక్రమ ఆమలుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు తామెల్లప్పుడు ముందుంటామన్నారు.

## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే గొంగిడి



*రాజాపేట, ఏప్రిల్ 19 ప్రభాతవా*

ప్రకృతి బీభత్సానికి నష్టపోయిన రైతులందరినీ వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాజాపేట మండలం రేణుకుంట గ్రామానికి బండి మల్లయ్య కు చెందిన 50 కి పైగా గొర్రెలు మేకలు పిడుగుపాటుకు మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించి ఆర్థిక సహాయంగా తక్షణం 10,000 రూపాయలు ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షానికి నష్టపోతున్న రైతులను గుర్తించి వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స ట్టు తిరుమలేష్, రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి ్మ, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, బూరుగు నర్సిరెడ్డి, గుంటి కృష్ణ, సంఘీ ఉపేందర్, కిషన్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అచ్చమ్మ మరణం సిపిఎం పార్టీకి తీరం లోటు

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :*

హుజూర్నగర్ పట్టణంలోని సుందర య్య నగర్ కు చెందిన సిపిఎం పార్టీ 1వ శాఖ కార్యదర్శి తురక వీరయ్య తల్లి తురక అచ్చమ్మ, మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సీనియర్ పార్టీ మహిళా నాయకురా లు తురక అచ్చమ్మ (87) శనివారం అనారోగ్యం తో మృతి చెందగా ఆమె పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి, పూలమాలవేసి పార్టీ నాయ కులు నివాళులర్పి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అచ్చమ్మ కుమారులు, కుమార్తెలు హుజూర్ నగర్ ప్రాంత పార్టీ అభివృద్ధి కి కృషి చేశారన్నారు. అచ్చమ్మ చివరి వరకు ఎర్రజెండా నీడలో పనిచేసినట్లు తెలిపారు.ఆమె ఆశ యాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, నాయకులు శీలం శ్రీను,ఎలక సోమయ్య గౌడ్ తుమ్మకొమ్మ యోన, పిట్టల నాగేశ్వరరావు తురక వీరయ్య శీలం వెంకన్న, గణపవరపు శీను చింత కాయల పర్వ తాలు, చింతకాయల మల్లయ్య, ముశిని శంబయ్య, వెంకటి, ఇంటి.తిరపయ్య, నకినబోయిన సాంబ య్య, శీలం సాంబయ్య, పంగా కృష్ణ, కరెంటు శ్రీను, బత్తిని అక్కమ్మ, సావి త్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించండి.

త్రిపురారం.ప్రభాతవార్త:



మండల విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణతో వినూత్నంగా నూతన వరవడితో ముందస్తుగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత అందులో అందుతున్న సౌకర్యాలు ప్రయోజనాలపై వివరిస్తూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి రమావత రవి నాయక్ తెలిపారు. ముందస్తుబడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలములోని పెద్దదేవులపల్లి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు అంగన్వాడి, ఔ త్సాహికులతో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరంలో పని చేయించడంలో భాగంగా ముందస్తుగా చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చేందుకు విద్యావంతులు మేధావులు ప్రజలందరూ సహకరించాలన్నారు. సు శిక్షి తులైన ఉపాధ్యాయ బృందం ప్రత్యేక పర్యవేక్షణలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులతో పాటు ఆయా పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణలో పలు గురు కులాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల జాబితాతో కూడిన కరపత్రాలతో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అదేవిధంగా ఆంగ్ల మాధ్యమం విద్యాబోధనపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. పో షన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పక్వాడ పక్షోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని నీలాయిగూడెం రైతు వేదికలో నిర్వహించిన సెక్టార్ స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాలలోపు ఉండే వెయ్యి రోజుల ప్రాముఖ్యత గుర్తించాలని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకునే పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎనిమి యా, బాల్య వివాహాల నియంత్రణ, ఫోక్సో చట్టంపై వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారాచిన్నారులకు అందుతున్న పూర్వ ప్రాథమిక విద్య ప్రాధాన్యతను వివరించి వారిలో ఎలాంటి రక్తహీనత లేకుండా సమతుల ఆహారం అందించాలన్నారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, జెండర్ స్పెషలిస్ట్ రిబ్కా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రావు, సూపర్ వై జర్లు గోపిశెట్టి మల్లేశ్వరి, విజయలక్ష్మి, వైద్యారోగ్య సిబ్బంది బాలు, రాములమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు సుజాత, మంగమ్మ, శైలజ, ఏలేశ్వరీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు

చందుర్తి,ఏప్రిల్ 19: ప్రభాతవార్త

తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా పుట్టినదే బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు,బీఆర్ఎస్ రజతోత్సవం అంటే కేవలం గులాబీ జెండా పార్టీది కాదని, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం అంటే తెలంగాణ పండగ అని చెప్పారు.

## నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

త్రిపురారం. ప్రభాతవార్త :



మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యమును భద్రంగా నిర్వహించి ఎలాంటి పురుగులు చేయకుండా జాగ్రత్త లు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన మంచి మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంఈఓ రమావత్ రవి నాయక్ తెలిపారు. శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో మండలంలోని 25 పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసిన మధ్యాహ్న భోజన పథక వంట పాత్రలను ఆయా పాఠశాలలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే వంట పాత్రలతో పాటు అన్ని వివరాలను నిలువల రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, కందుకూరి బాబు, గంగాధర్ రావు, చల్లా రవి కుమార్ యాదవ్ ల తో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సురేష్, హనుమా నాయక్, అశోక్ నాయక్ పాల్గొన్నారు.

## నాగార్జున పాఠశాలలో ఘనంగా ఫ్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్.

.నూతనకల్.. ఏప్రిల్ 19 ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఫ్రీ ప్రై మరి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ప్రశంసా పత్రాలను,గోల్డ్ మెడల్స్ ను అందజేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొహమ్మద్ మతిన్, దగ్గుల యశ్వంత్,రమేష్,సౌమ్య, రాజేశ్వరి,ప్రియాంక,నవ్య,మోనిక, హేమలత,సునీత,ప్రియాంక, పావని,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అద్దంకి

దయాకర్, అంజన్ కుమార్ ల దిష్టిబొమ్మలను దహనం చేసిన బిజెపి నాయకులు వేములపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజని కుమార్ ల దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిగా ఉన్న నాయకులను కాపాడు కోసం కాంగ్రెస్ నాయకులను ఈ డి ఆఫీసుల ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఎటువంటి అవినీతికీ తావు లేకుండా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిపై అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయినా ఆరు గ్యారెంటీలు అమలు చేయు చాతకాక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపింది. దేశ ప్రధానిపై అనుక్ష వాక్యాలు చేయడం ప్రధానమంత్రి పదవిని అవమానించడం అని, విద్వేషాలు రెచ్చగొట్టడం, చట్టాలను ధిక్కరించడం వంటి చర్యలకు పాల్పడిన అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చా నాయకులు మల్లికాంటి రమేష్ నిమ్మనాగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డి మజ్జిగపు రామ్ రెడ్డి,పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వమే

గుండాల ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త

: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు .శనివారం ఆయన మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో దళితవాడలో దళిత సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సన్న బియ్యం పథకం పంపిన పై ఆర్భాట ప్రచారం చేసుకుంటుంటే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం సన్నబియ్యానికి నిధులు కేటాయించేది బిజెపి ప్రభుత్వం అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్య పేద ప్రజలకు అందించాలని బృహత్కర లక్ష్యంతో రేషన్ షాపుల ద్వార బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు . ఎండ ల కు ఎండుతూ వానలకు తడుస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. అకాల వర్షాలతో తడిసి ముద్ద అవుతున్న ధాన్యాన్ని తూకం వేయడంలో అధికార యంత్రాంగం నిరక్ష్యం చూపుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యాన్ని ఎటువంటి కొర్రీలు పెట్టకుండా సకాలంలో తూకాలు వేసి మిల్లులకు ఎగుమతి చేసి వ్యవసాయ రైతంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పింగళి విజయ్ రెడ్డి ,దళిత మోర్చ అధ్యక్షులు చెడ నాగయ్య , మాజీ మండల అధ్యక్షులు మధన్ మోహన్ రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి , గంగాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు బిజెపికుట్ర

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్

గుండాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరసరపు యాదగిరి గౌడ్ ఆరోపించారు .శనివారం గుండాల మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తోడిపడేదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్రంపై రాజులేని పోరాటం చేస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గం తెప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కోమటిరెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు . అంతకుముందు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం సారధ్యంలో మండలంలోని అనంతారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సం విధాన్ అనే కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం దళితవాడలోని అన్నెపర్తి యాదగిరి నివాసంలో సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మ డేన్నిస్ రెడ్డి, యాదయ్య, డాక్టర్ పొడి శెట్టి వెంకన్న ,ఎండి. షర్ఫుద్దీన్, దేవనబోయిన ఐలయ్య యాదవ్, ఇమ్మడి దశరథ ,నాయకులు నరేష్ రెడ్డి అన్నపర్తి యాదగిరి, ఎండి.సిరాజుద్దీన్ ,అన్నపర్తి నరసింహ, దార సైదులు, సింగార నరసింహ, తదితరులు పాల్గొన్నారు



# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు!!

-రెండు కిలోల గంజాయి స్వాధీనం.!!-గంజాయి తాగుతున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

నల్లగొండ, ప్రతినిధి. ప్రభాతవార్త.

ఏప్రిల్ 19నల్లగొండ జిల్లా కేంద్రంలో కొద్దిరోజులుగా గుట్టుగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని నల్లగొండ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం డిఎస్పి శివరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...బీహార్ రాష్ట్రానికి చెందిన రాకేష్ కుమార్ చదువు మధ్యలోనే ఆపి బ్రతుకుతెరువు కోసం రెండేళ్ల క్రితం సూర్యాపేట రైస్ మిల్లులో హమాలీగా పనిలో చేరాడు. అతనికి గంజాయి సేవించే అలవాటు ఉంది .దీంతో అతను పనికి వచ్చే సమయంలో తన సొంత ఊరు నుంచి తన వెంట గంజాయి తెచ్చుకొని సేవించేవాడు. ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లులో హమాలీగా చేరాడు. తన అవసరాలకి అలాగే గంజాయి విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చు అనే దురాశతో గత ఆరు నెలల నుండి బీహార్ స్టేట్ లోని ధమారియా రైల్వే స్టేషన్ దగ్గర ఉండే పప్పు యాదవ్ నుంచి కిలో గంజాయి 12,500 చొప్పున కొనుగోలు చేసి నల్లగొండ తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా మార్చి ఒక్కో ప్యాకెట్ 300 రూపాయలు చొప్పున విక్రయించేవాడు. ఇటీవల తన సొంత ఊరు అయిన ఖగారియా జిల్లా నిర్పూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు పప్పు యాదవ్ నుంచి రెండు కేజీల గంజాయి కొనుగోలు చేసి సికింద్రాబాద్ మీదుగా నల్లగొండ వచ్చాడు. రాకేష్ కుమార్ గంజాయితో వస్తున్నట్లు నల్లగొండ టూ టౌన్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సైదులు తన సిబ్బందితో నిఘా పెట్టారు. రైలు దిగిన రాకేష్ కుమార్ స్టేషన్ ఆవరణలోని పార్కింగ్ ప్లేస్ వద్దకు రాగానే అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. అతని వద్ద దొరికిన రెండు కేజీల గంజాయిని అతన్ని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి శివరామిరెడ్డి తెలిపారు. గంజాయి విక్రేతని చాకచక్యంగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన ఇన్స్పెక్టర్ రాఘవరావు, ఎస్ఐ సైదులు ,పోలీస్ సిబ్బంది శంకర్, బాలకోటిలను ఎస్పీ శరత్ పవార్ అభినందించినట్లు డిఎస్పి చెప్పారు. పరారీలో ఉన్న పప్పు యాదవ్ ను త్వరలోనే అరెస్టు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు .గతంలో వీరి వద్ద గంజాయి కొని సేవించిన వారి వివరాలు సేకరించి ఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు



హాలియా,ప్రభాతవార్త, ఏప్రిల్ 19:

హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తగు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బంది పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ మంద నరేందర్ రెడ్డి, హాలియా అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మెన్ ఎల్లయ్య , రమేష్ , రామిరెడ్డి, గోవిందయ్య , నాగరాజు , రాము, మంగయ్య పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

### - ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు సీఎండీ బలరామ్

కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:

2025 సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరామ్‌కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.





తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇకపై కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదని, థర్మల్ విద్యుత్తుతో పాటు, పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నదని తెలిపారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు చైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక కృషి ప్రశంస నీయమని పేర్కొంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సింగరేణి సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, దీనిలో చైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెళ్ళతో చైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, డెరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు, డెరెక్టర్ (పి.పి అండ్ పా) వెంకటేశ్వర్లు, జి.ఎం. (సీపీపీ) మనోహర్, కార్పోరేట్ విభాగాల అధిపతులు, హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు, ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

## హిజ్రాలు తమ హక్కులను తెలుసుకోవాలి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి



దేవరకొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

హిజ్రాలు తమ హక్కులను తెలుసుకొని, చట్టాలను ఉపయోగించుకోవడం ద్వారా వారి రక్షణను మరింత పటిష్టం చేసుకోవచ్చని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మండల న్యాయ సేవా సంస్థ అవగాహన సదస్సును ఏర్పాటు చేసి హిజ్రాల హక్కుల రక్షణ చట్టం 2019 పై అవగాహన కల్పించి మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా హిజ్రాలు తమ హక్కులను కోల్పోకుండా వివక్షకు గురికాకుండా ఉండవచ్చని వివరించారు. హిజ్రాలు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు న్యాయ సహాయం ఉపయోగించుకోవడం ద్వారా వారు తమ హక్కులను రక్షి ంచుకొని, సమాజంలో సమానంగా గౌరవించే విధంగా ఈ చట్టం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ చట్టం ద్వారా వారిపై వివక్షతను నిరోధించడానికి అవసరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం, న్యాయవాదుల సహాయం ద్వారా హిజ్రాలు చట్టాలను సద్వినియోగం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సదస్సులో బార్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఎస్పై అజ్మీర్ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత, షౌకత్ అలీ, రాములు, జగదీశ్వర్, అశోక్, శ్రీకాంత్, రవికుమార్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### -రూ,500 రూపాయల బోనస్‌తో పెరిగిన సన్న బియ్యం సాగు
### -సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట
### - సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మంత్రి తుమ్మల



రఘునాధపాలెం ఏప్రిల్ 19 ప్రభాత వార్త

దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు.పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు.సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు ఆత్మ చైర్మన్ గిరిశాల వెంకటేశ్వర్లు దుద్దుకూరు వెంకటేశ్వర్లు పోటు ప్రసాదు తదితర తదితరులు పాల్గొన్నారు.